



ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 24, జులై 2024 16 పేజీలు


# గోదావరి తగ్గుముఖం

2వ పేజీలో...



## ఏపీ వాటా లేకున్నా పెదవాగు

# పునరుద్ధరణ

- రిజర్వాయర్‌లో అప్రోచ్‌లు కొట్టి కథ నడుపుతాం
- ఈసారి అలుగు డిజైన్ అనివార్యం
- ఆంధ్రా ఆయకట్టు అంతా పోలవరంలో కలవలేదు
- జిఆర్ఎంబి కీ దీనికీ ఎలాంటి సంబంధం లేదు
- డ్యాం సేఫ్టీ నిపుణల సమక్షంలో ప్రభాతవార్తతో ఇంజనీర్ల బృందం

16వ పేజీలో...



- లాభాపేక్ష కోసమే పార్టీల మార్పు
- కొంతమంది ప్రజాప్రతినిధుల తీరుపై మున్సిపాలిటీ ప్రజల ఆగ్రహం
- వారాంతపు సంత, డైలీ మార్కెట్, కబేళా టెండర్లలో చేతివాటం
- మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్న వైనం
- టెండర్ ప్రక్రియను రద్దు చేయాలని ముక్తకంఠంతో కోరుతున్న ప్రతిపక్షాలు

2వ పేజీలో...

## ప్రజా శ్రేయస్సును..

కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త:

# మర్చిపోయారు

ఎటువంటి ఫిర్యాదులూ రాకుండా బదిలీల ప్రక్రియ చేపట్టాలి

16లో...









# ప్రజాశ్రేయస్సును మర్చిపోయారు

కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:

"మా ఇంటికొస్తే ఏం తెస్తరు... మీ ఇంటికొస్తే ఏం ఇస్తరు..." అనే రకం వీళ్లంతా... ఎటు వెళ్లినా తమక ఏదైనా మేలు జరుగుతుందేమో... అధికారం ఎవరి వైపు ఉంటే అటువైపు జంప్ చేద్దామని చూసే బావికాడ కప్పల్లాంటి వారు... లాభాపేక్ష లేకపోతే కాలు కూడా బయటికి పెట్టని వారు... ఎన్నికల సమయంలో ఒట్ల కోసం ఇంటింటికి తిరిగిన వారు ఇప్పుడు తమ ఇంటి చుట్టూ ప్రజలను తిప్పించుకుంటున్నారు... అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పిన వారు అభివృద్ధి పనుల్లో తమ వాటా లేకపోతే ఆ పనులను నిలిపివేయించడానికి కూడా వెనకాడని ప్రబుద్ధులు... అంటూ మున్సిపాలిటీ ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. ప్రజల సొమ్మును స్వాహా చేయాలనే ఆలోచనతోనే ఉన్నారేమో అన్నట్లుగా వారి ప్రవర్తన ఉంటుందని ప్రజలు చెప్పకనే చెప్తున్నారు... మున్సిపాలిటీలో కొంత మంది ప్రజా ప్రతినిధులు ముఠాగా ఏర్పడి అవినీతి అరాచకాలకు పాల్పడుతున్నారు. ఒకటి కాదు రెండు కాదు మున్సిపాలిటీలో అభివృద్ధి పేరుతో ఎన్ని నిధులు వచ్చినా సరే వాటిలో వారి వాటా ఇవ్వకపోతే మాత్రం ఎదుటి వారిని ఎన్ని ఇబ్బందులకు గురి చేయాలో అంతలా వారిని వేదిస్తున్నట్లు ప్రజల్లో టాక్ ఉంది. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీకి కోట్లలో నిధులు విడుదలవుతాయి, అదే విధంగా టెండర్ల పిలిచే సమయంలో కూడా కాంట్రాక్టర్లకు బాక్‌బోన్‌గా మారి ఎవరైతే తమకు అనుకూలంగా ఉంటారో వారితోనే టెండర్లు వేయించి వారి పేర్లను ఖరారు చేసేస్తున్నారు. ఏకపక్ష నిర్ణయాలతో మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్నారని ప్రతిపక్షాల నాయకులు ఆరోపిస్తున్నారు.

**- లాభాపేక్ష కోసమే పార్టీల మార్పు**

లాభాపేక్షతో ఇట్టే కండువాలు మారుస్తూ రాజకీయ లబ్ది పొందుతున్నారే తప్ప ప్రజా ప్రయోజనాలు అస్సలు పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ఆగ్రహిస్తున్నారు. మున్సిపాలిటీకి వచ్చే ఆదాయాల్లో ప్రధాన వనరుల్లో వారాంతపు సంత, డైలీ మార్కెట్, కబేళా ఉన్నాయి. అయితే వీటిని కొందరు కౌన్సిలర్లు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వ్యాపార కేంద్రాలుగా మార్చుకునేందుకు పావులు కదిపినట్లు పట్టణంలో జోరుగా చర్చ సాగుతోంది. ఈ వ్యవహారంలో మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడుతుందని ప్రజలు చెప్పుకుంటున్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ ఆదాయానికి నష్టం చేకూర్చేలా నిర్వహించిన వారాంతపు సంత టెండర్ ప్రక్రియను తక్షణమే రద్దు చేసి తిరిగి కొత్తగా టెండర్ నిర్వహించాలని ప్రతిపక్ష నాయకులు సైతం డిమాండ్ చేయడం గమనార్హం. మున్సిపాలిటీ ఆదాయం తెచ్చిపెట్టే వారాంతపు సంత, దినసరి మార్కెట్ టెండర్ వేలం ప్రక్రియతో పెదనడ ఎత్తున దోపిడీకి శ్రీకారం చుట్టారంటూ ప్రచారం సాగుతుంది. గతంలో డైలీ మార్కెట్‌కు, టెండర్ నిర్వహించగా రూ.50 లక్షలకు పైగా టెండర్ పలికింది. అప్పటి అధికార పక్షంలోనే ప్రతిపక్షంగా మారిన కౌన్సిల్ మధ్య విబేధాలు ఒక కారణమైతే టెండర్ పాడిన వారు మధ్యలోనే చేతులెత్తేయడం మరో కారణం అయింది. అయితే ఈ మార్కెట్‌ను మున్సిపాలిటీ వారే దీనిని నిర్వహించారు.

**- టెండర్‌లో ఎప్పుడూ పాతవారేనా..?**

మున్సిపాలిటీలోని వారాంతపు సంత, డైలీ మార్కెట్, కబేళా టెండర్ల ప్రక్రియలో ఎప్పుడు పాతవారే ఎలా ఉంటారు... కొత్తవాళ్లు ఎందుకు టెండర్‌లో పాల్గొనడం లేదు అంటూ పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయితే ఎవరైనా సరే ఆ ఇద్దరిని కాదని టెండర్‌లో పాల్గొంటే మాత్రం వారికి చుక్కలు చూపిస్తారు. తమకు అంగబలం, అధికార బలం ఉందంటూ, కౌన్సిల్‌లోని కొంత మంది తమ వెంట వెన్నుదన్నుగా ఉంటే తమకేం కాదులే అనుకొని వారిద్దరూ ఎప్పుడూ పాల్గొంటున్నారు. ఇతరులు టెండర్ వేయడానికి వీల్లేదు... మేమే వేస్తాం. ఎవరైనా అడ్డొస్తే లేనిపోని కారణాలు , ఆంక్షలు చూపించి వారు వెళ్లిపోయేలా చేస్తున్నారంటూ ఆరోపనలు ఉన్నాయి. అయితే కౌన్సిలర్ల టీమ్ ఒకటి వారికి ప్రోత్సహిస్తూ వారి వాటా వారికి పంపించడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాట అని చెప్పుకుంటున్నారు.

**- మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి**

గత ఏడాది డైలీ మార్కెట్‌కు టెండర్‌లో రూ.50 లక్షలకు పలికింది. కానీ ఈ ఏడాది కేవలం రూ.16.35 లక్షలకు మించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. వారాంతపు సంతకు గత నెలలో ఏడు రోజుల్లో మూడు సార్లు టెండర్ ప్రక్రియ నిర్వహించగా కేవలం అతి తకునకవ ధర రూ.8.16 లక్షలు పలకడం అందరినీ విస్మయానికి గురి చేస్తున్న అంశం. విచిత్రం ఏమిటంటే మూడు సార్లు జరిగిన టెండర్ ప్రక్రియలో ఇద్దరే వ్యక్తులు పోటీ పడటం. ఇదిలా ఉండగా ఇద్దరు మాత్రమే టెండర్ దాఖలు చేసి మున్సిపల్ ఆదాయానికి గండి పడేలా కొందరు ప్రజాప్రతినిధులు వెనుక ఉండి ఈ తతంగాన్ని నడిపిస్తున్నట్లు ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సిండికేట్‌గా మారి ఈ దందాకు తెరలేపారనే విమర్శలు లేకపోలేదు. కబేళా సైతం గత ఏడాది రూ.1.20 లక్షలకు పోగా ఈ ఏడాది కేవలం రూ.60 వేలకు దక్కించుకోవడం, మాంసపు దుకాణాల నుంచి వేస్టేజ్‌ను తరలించడానికి అసలు టెండర్ ప్రక్రియ నిర్వహించకపోవడం, ఇలా మున్సిపాలిటీ టెండర్లలో అన్ని వివాదాస్పదంగా మారాయి.

**- టెండర్లను రద్దు చేయాలి - ప్రతిపక్ష నాయకుల డిమాండ్...**

అసలు టెండర్ ప్రక్రియ అంటే ఏడాదికేడాది ధర పెరగడం మనం చూస్తూనే ఉంటాం... ఎక్కడైనా సరే ప్రతీ ఏడాది ఎంతో కొంత ధరను పెంచి టెండర్‌ను పిలుస్తారు. అయితే కొత్తగూడెం మున్సిపాలిటీలో మాత్రం ధరను తగ్గించడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే మున్సిపల్ అభివృద్ధిపై ఆర్డీవో స్థాయి అధికారితో విచారణ జరిపిస్తే కౌన్సిల్ సిద్ధమా అంటూ ప్రతిపక్షాలు సవాల్ చేస్తున్నాయి. మున్సిపాలిటీలోని 16,18 వార్డుల్లో స్మశాన వాటిక స్థలాన్ని సైతం కొందరు వదలడం లేదని, వాటిని కూడా కబ్జా చేసి అక్రమంగా ఇంటి నంబర్లు చేసుకుంటున్నారని, దీనిని ఎవరు ప్రశ్నించడం లేదంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పూర్తికాకుండానే ఎలా కేటాయిస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. దళితబందు పథకంలో బినామీల ద్వారా కౌన్సిలర్లు బాగానే దోమకున్నారంటూ ఆరోపణలు చేస్తున్నారు. వారాంతపు సంత, డైలీ మార్కెట్, కబేళా టెండర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపించాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఈ నెల 9న కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ ఘటనలో మున్సిపల్ టెండర్ల వివాదం కలెక్టర్ పేషీలోకి వెళ్లినట్లైంది.

ఇప్పటికైనా అధికారులు స్పందించి టెండర్ల ప్రక్రియలో సిండికేట్‌గా మారిన ప్రజా ప్రతినిధుల వ్యవహారంపై విచారణ జరిపి మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండి పడకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు, ప్రతిపక్ష నాయకులు కోరుతున్నారు.



# గోదావరి తగ్గుముఖం

భద్రాచలం, ప్రభాతవార్త :

రెండు రోజులుగా ఉరుకులు,పరుగులు పెట్టించిన గోదావరి మం గళ వారం ఎట్టకేలకు శాంతించింది. భద్రాచలం వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి ప్రవహించిన విషయం విధితమే. మంగళవారం ఉదయం 8 గంటలకు 51.60 అడుగుల వరకు చేరిన గోదావరి అనంతరం 11 గంటల వరకు నిలకడగా ఉండి తగ్గుముఖం పట్టింది. రాత్రి 7 గంటలకు 50.5 అడుగులకు చేరుకుంది. మూడవ ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి ప్రవ హిస్తుందని భావించినప్పటికి తగ్గుముఖం పట్టడంతో అందరూ ఊపిరి పీల్చు కున్నారు. రెండవ ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి ప్రవహించడంతో మంగళవారం భద్రాచలం - నెల్లిపాక మధ్య ప్రధాన రహదారి నీటమున గడంతో ఆంధ్ర, తెలంగాణ రాకపోకలు స్థంభించాయి. అదేవిధంగా దుమ్ము గూడెం మండలం తూరుబాక గ్రామం ప్రధాన రహదారిపై వరద నీరు చేరు కోవడంతో భద్రాచలం - దుమ్ముగూడెం, చర్ల, తదితర మండలాలకు రాక పోకలు నిలిచిపోయాయి. సారపాక - నాగినేనిప్రోలు మధ్య ప్రధాన రహ దారిపైకి వరదనీరు చేరుకోవడంతో భద్రాచలం - బూర్గంపహాడ్ మధ్య రాక పోకలు నిలిచిపోయాయి. చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులోకి కూడా భారీ గా వరద నీరు చేరుకోవడంతో మంగళవారం కూడా ప్రాజెక్టులోని 25 గేట్లను పైకెత్తి 22,250 క్యూసెక్కుల వరద నీటిని దిగువ భాగానికి విడిచిపెట్టారు.

## భద్రాచలం రైల్వేలైన్‌ను విస్మరించిన కేంద్ర బడ్జెట్ -సీపీయం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రాన్ని కనీసం పరిగణలోకి తీసుకోలేదని, కేంద్ర వివక్షతతో కూడిన రాజకీయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు, భద్రాచలం ని యోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు ఆరోపించారు. గత అనేక బడ్జెట్‌లో అన్యాయం చేసినట్టుగానే, కేంద్ర బీజేపీ సారథ్యంలో ప్రవేశపెట్టిన ఈ మూ డవ యూనియన్ బడ్జెట్‌లో కూడా భద్రాచలం - కొవ్వూరు రైల్వేలైన్‌ను పట్టించుకోకపోవడం దురదృష్టకరమని, పక్షపాతానికి నిదర్శనం అని అన్నా రు. అదేవిధంగా ఈ బడ్జెట్ పేదలను కొట్టి పెద్దలకు పెట్టేదిగా ఉన్నదని విమ ర్శించారు. లాభాలన్ని కార్పొరేట్ సంస్థలకు, భారాలన్ని పేద, మధ్యతరగతి ప్రజానీకం పైన వేసేదిగా ఉన్నదని అన్నారు. విభజన చట్టంలో ఉన్న హామీ లను పట్టించుకోలేదని విమర్శించారు. పునర్విభజన చట్టం ప్రకారం తెలం గాణ ఆంధ్రప్రదేశ్ రెండో రాష్ట్రాల్లో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఎటువంటి ప్రయత్నాలను ఈ బడ్జెట్‌లో ప్రస్తావించలేదని విమర్శించారు. తెలంగాణలో ఉన్న బీజేపీ ఎంపీలు, తెలంగాణ ప్రజలు బడ్జెట్ నిధుల కేటా యింపునకు పక్షపాతానికి ఏమిసమాధానం చెపుతారని ఆయన ప్రశ్నించారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చెయ్యి



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

దేశ పార్లమెంట్‌లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చెయ్యి చూపినందుకు విభజన హామీల సందర్భంగాఇచ్చిన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, అధిక నిధులు రాబట్టలో విఫలమైనందున వెంటనే కేంద్రమంత్రులైన కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లతో పాటు బీజేపీ పార్లమెంట్ సభ్యులు వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. దేశంలో అన్ని ప్రాంతాలను, రాష్ట్రాలను సమానంగా ఊడాలని, దేశ ప్రధాని, ఆర్థిక మంత్రులు, ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు భయపడి పదవి కాపాడుకోవడానికి, వారు కోరిన కోరికలన్ని బడ్జెట్‌లో పెద్ద సంఖ్యలో నిధులు కేటాయించడాన్ని, విభజన హామీలో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను పూర్తిగా వదిలేయడాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు తెలంగాణ వ్యతిరేక వైఖరిని రాష్ట్ర ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అర్థం చేసుకుని ఖండించాలని, నిరసన తెలిపాలని కోరారు.

## గోదావరి వరదలపై తగు సమాచారం అందించాలి

**-డీఎస్‌వో ప్రభాకర్**

భద్రాచలం, ప్రభాతవార్త :

గోదావరి వరదల వలన ముంపు కు గురయ్యే గ్రామాల ప్రజలకు గోదావరి వరదలకు సంబంధించిన హెచ్చరికలను తెలియజేయడానికి, ఐటీడీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం 24 గంటలు పనిచేస్తున్నది, లేనిది ప్రాజెక్టు అధి కారి బి.రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజ్ ఆదేశానుసారం పరిశీలించడం జరిగిందని డీఎస్‌వో ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఉదయం ఐటిడిఏ కార్యాలయంలోని వరదలకు సంబంధించిన కంట్రోల్ రూంలోని సిబ్బంది పనితీరును ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ .. గోదావరి వరదలకు సంబంధించిన కంట్రోల్ రూమ్‌కు గోదావరి వరదలు హెచ్చు, తగ్గుల వివరాలు తెలుసుకోవడానికి ముంపునకు గురయ్యే వివిధ మండలాలు, గ్రామాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వరద తాకిడి గురయ్యే జిల్లాల ప్రజల ఫోన్ ద్వారా తెలుసుకుంటూ ఉంటారని, సిబ్బంది ప్రతీది వారి యొక్క ఫోన్ నెంబర్, సమయం, వారి యొక్క పేర్లు, గ్రామం, మండలం, జిల్లా తప్పనిసరిగా రిజిష్టర్‌లో నమోదు చేయాలని, వారు కోరిన గోదావరి యొక్క హెచ్చు, తగ్గుల వివరాలు తప్పని సరిగా వారికి తెలపాలని, అలా చేస్తున్నది లేనిది రిజిష్టర్‌ను పరిశీ లించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విధులలో ఉన్న సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచెయ్యి

**-తెలంగాణపై బీజేపీ పక్షపాత వైఖరి**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దేశపార్లమెంట్‌లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టినా కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చెయ్యే చూపించారని, విభజన హామీలు సందర్భంగా ఇచ్చిన కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ తదితర అంశాలను గాలికి వదిలేశారని, కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు కనుబుద్ది దేవా ఒక ప్రకటనలో విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన పరిశ్రమలు, నిధులు రాబట్టడంలో కేంద్ర మంత్రులైన కిషన్‌రెడ్డి, బండి సంజయ్, బీజేపీ పార్లమెంట్ సభ్యులు విఫలం అయ్యారని, వెంటనే వారు రాజీనామా ఆయన డిమాండ్ చేశారు. దేశంలో అన్ని రాష్ట్రాలను, ప్రాంతాలను సమానంగా చూడాల్సిన దేశ ప్రధాని, ఆర్థిక మంత్రి ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు భయపడి వారు కోరిన కోరికలు బడ్జెట్‌లో పెట్టి తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలు గాలికి వదిలేశారని ఆయన దుయ్యబట్టారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



*తల్లాడ, జులై 23, ప్రభాతవార్త*

ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆదేశానుసారం మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో లబ్దిదారులకు మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కటికి భారతమ్మ, పంచాయతీ సెక్రటరీ సురేష్, మాజీ సర్పంచ్ సీతారాములు, కాంగ్రెస్ నాయకులు ఎర్రి నరసారావు, కటికి కిరణ్, ఎర్రి కృష్ణారావు, సీతారామయ్య, మేడి లక్ష్మి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండలంలో ఆరోగ్య శిబిరాలు



*తల్లాడ, జులై 23, ప్రభాతవార్త*

తల్లాడ మండల ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్నారుగూడెం, నారాయణపురం, వెంకటాపురం, రామచంద్రాపురం, కేశవాపురం, బస్వాపురం తదితర గ్రామాలలో మంగళవారం ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో వైద్యాధికారులు డాక్టర్ శ్రీకాంత్, గోపి, మహేష్, విజయ్, నీష్మ, హెల్త్ సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్వేష్‌రెడ్డిని కలిసిన పుచ్చకాయల వీరభద్రం

*కామేపల్లి, జులై 23 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డిని కామేపల్లి సొసైటీ అధ్యక్షులు, కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్ మంగళవారం మర్యాదపూర్వకంగా రాష్ట్ర రాజధానిలో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మధిర మార్కెట్ చైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ముదిగొండ మండలం మాజీ జడ్పీటీసీ బుల్లెట్ బాబు, కామేపల్లి మండలం గోవిందాల గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి ఘన సన్మానం



*కామేపల్లి, జులై 23 ప్రభాతవార్త:*

జిల్లాలో సుదీర్ఘకాలంగా జిల్లా మత్స్య శాఖాధికారిగా పనిచేస్తూ ఎందరో మన్ననలు పొంది బదిలీపై నిజామాబాద్ జిల్లా అధికారిగా వెలుతున్న ఏడి ఆంజనేయస్వామికి కామేపల్లి మండల ఎల్‌హెచ్‌పిఎస్ అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ మాదిగ, జిల్లా మత్స్యశాఖ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, కొమినేపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు లావుడ్యా రాములు తదితరులు మంగళవారం పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి ఘనంగా సత్కరించి సేవలను కొనియాడారు.

## ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

*చింతకాని, జులై 23, ప్రభాతవార్త :*



మండల పరిధిలో వందనం గ్రామానికి చెందిన అమర్లపూడి సతీష్ (20) అనే యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం తను ప్రవళిక అనే అమ్మాయిని ప్రేమిచానని ఆమె కూడా 2 నెలల క్రితం క్యాన్సర్ వ్యాధితో చనిపోయిందని ఆమె దగ్గరికి నేను వెలుతునానని చెప్పి ఒక ప్రేమ లేఖ రాశాడు. ఆ లేఖలో గ్రామంలో కొందరు యువకులు ఖమ్మం నుంచి రౌడీలు తీసుకుని వచ్చి మా ఇంటి మీదకు వచ్చారని చంపుతానని చెదిరించారని అలా రౌడియిజం చేస్తూ గ్రామంలో ఉన్న యువతకు చిన్న పిల్లలకు మద్యం, సిగరెట్లు అలవాటు చేస్తూ చిన్న పిల్లలను చెడగొడుతున్నారని, అలాంటి వారిని వదలొద్దని లేఖలో రాసి ఉరేసుకొని చనిపోయాడని తెలిపారు. చింతకాని ఎస్ఐ ఎస్‌కె నాగులమీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు కోలేటి సూర్యప్రకాష్ మృతి



*చింతకాని,జులై 23, ప్రభాతవార్త :*

మండల పరిధిలో జగన్నాథపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలేటి సూర్యప్రకాష్ మంగళవారం మృతి చెందారు. ఆయన మృతదేమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నంబూరు దయాకర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజులు సంతాపం తెలిపారు. బ్రతికున్నప్పుడు నిబద్ధతతో నిజాయితీగా అందరి మన్నని పొందిన వ్యక్తి కోలేటి సూర్యప్రకాష్ అన్నారు. జగన్నాథపురం గ్రామ సర్పంచ్‌గా గెలుపొంది గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపి ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న వ్యక్తి అట్లాగే వైస్ ఎంపీపీగా కూడా రాణించారని చివరిగా చింతకాని సొసైటీ అధ్యక్షుడిగా పదవులు అనుభవించారన్నారు. కోలేటి మృతి చెందడం అనేది చాలా బాధాకరమైన విషయమన్నారు. కోలేటి మృతి చెందడం అనేద ఇవాలా బాధాకరమైన విషయమన్నారు. అలాంటి మంచి మనిషి ప్రజల కోసమే సమాజంలో ఉండాలని ఆయన గుర్తు చేశారు. ఆయన మృతదేహానికి ప్రగాఢ సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, చింతకాని సొసైటీ అధ్యఉఉలు కొండపల్లి శేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు తిరుపతికిషోర్, లచ్చగూడెం గ్రామ మాజీ ఎంపీటీసీ కొప్పుల గోవిందరావు, యూత్ కాంగ్రెస్ నాయకుడు బండెల నాగార్జున, కిలారి మనోహర్ బాబు, కన్నెబోయిన సీతారామయ్య, మండదపు శ్రీనివాస్ తదితరులు ఆయన మృతదేహానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## 26న కామేపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

*కామేపల్లి, జులై 23 ప్రభాతవార్త:*



కామేపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ బానోతు సునీత అధ్యక్షతన ఈ నెల 26న ఉదయం 10:30గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జి.రవీందర్ మంగళవారం తెలిపారు. ఈ సమావేశంలో అన్ని ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించి ప్రగతి నివేదికలను పరిశీలించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, పంచాయితీ స్పెషలాఫీసర్లు పాల్గొని ఈ సమావేశంను విజయవంతం చేయాలని కోరారు. మండల స్థాయి అధికారులు సమగ్ర సమాచారంతో పాటు ప్రగతి నివేదికలతో విధిగా హాజరు కావాలని కోరారు. హాజరు కాని వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డుప్రమాదంలో కూరగాయలు అమ్మేవ్యక్తి మృతి



*మధిర,జులై23,ప్రభాతవార్త*

మధిర పట్టణంలో ప్రజా రైతుబజారులో కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగించే జిలుగుమాడు గ్రామానికి చెందిన ఎర్రబోలుధర్మారావు(48) మంగళవారం కొణిజర్లమండలం పల్లిపాడు వద్దజరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతుడు రోజువారి కూరగాయలను ఖమ్మంలోని మార్కెట్‌నుండి ఆటోలో మధిరకు తీసుకువచ్చి రైతుబజారులో ఉన్న సహచరవ్యాపారులకు సరఫరా చేసేవాడు. రోజువారి కార్యక్రమంలో భాగంగానే మంగళవారం కూరగాయలను తీసుకుని మధిరకు వస్తుండగా, వీరు ప్రయాణిస్తున్న ఆటోను వెనుకనుండి వచ్చిన ఖమ్మం డిపోకు చెందిన ఆర్టీసిబస్ వెనుకనుండి ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఢీకొనడంతో ఆటో అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న పొలాల్లోకి వెళ్లి ఫల్టీకొట్టింది. దీంతో కూరగాయలతో పాటు ఆటో మీదపడడంతో ధర్మారావు ప్రాణాలను కోల్పోయారు. ఆటో డ్రైవర్‌కు మరో వ్యక్తికి గాయాలవ్వగా,అతన్ని ఖమ్మంలోని ప్రభుత ఆసుపత్రికి స్థానికులు ఇచ్చిన సమాచారంతో అక్కడి వచ్చిన పోలీసులు అంబులెన్స్ ద్వారా తరలించారు. ధర్మారావు మృతిపట్ల రైతుబజారు అధ్యక్ష,కార్యదర్శులు ఎస్.రామకృష్ణ,ఎన్.వెంకటేశ్వరరావు రైతుబజారులోని కూరగాయల వ్యాపారులు తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేసారు మృతునికి భార్య ఇరువురు ఆడపిల్లలున్నారు. ఈయన మాజీ సిఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డికి వీరాభిమాని.

## మోటార్‌సైకిల్ చోరీ కేసులో నిందితుని అరెస్ట్

*మధిర,జులై23,ప్రభాతవార్త*

ద్విచక్రవాహనాన్ని అపహరించుకుని పోయిన నిందితున్ని అదుపులోకి తీసుకుని అతనివద్దనుండి ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని నిందితున్ని రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ ఎస్ఐ ఎన్.సంధ్య తెలిపారు. ఈనెల 15రాత్రి తన ఇంటిముందు ఉంచిన ద్విచక్రవాహనం చోరికి గురైందని బాధితుడు మహ్మద్‌రెహమాన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తును నిర్వహించి నేరస్తుడైన ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం తెనాలికి చెందిన ఓ ద్విచక్రవాహనాలచోరీ నేరస్తున్ని(మైనర్)ను అదుపులోకి తీసుకుని అతనివద్దనుండి పల్సర్‌వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సిపిఎం నేత లెనిన్ గుండెపోటుతో మృతి

*నేలకొండపల్లి, జులై 23 ప్రభాతవార్త:*



మూటాపురం గ్రామంకు చెందిన సిపిఎం నాయకుడు చావా లెనిన్ (53) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. మృతుడు చావా లెనిన్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడు చావా లెనిన్ భౌతికకాయంను ఖమ్మం లోని మమత హస్పిటల్‌లో సందర్శనార్థం బంధువులు ఉంచారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర నాయకులు బాగం హేమంతరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహరావు, బెల్లం లక్ష్మీ, ఇంటూరి అశోక్, ఏలూరి రంగారావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, కాంగ్రెస్ నాయకులు గుడిమళ్ళ మధు, మోహన్, బిఆర్ఎస్ నాయకులు బెల్లం వేణు తదితరులు మృతుడు చావా లెనిన్ భౌతికకాయంను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.




# వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అడిషనల్ డైరెక్టర్

**-వరద ప్రభావిత ప్రాంతంలో యాంటిలార్వా, ఫీవర్ సర్వేను పరిశీలించిన వైద్య ఉన్నతాధికారులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : వరద ప్రభావిత ప్రాంతాలను డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అడిషనల్ డైరెక్టర్ డా.అమర్‌సింగ్, డిఎం అండ్ హెచ్‌వో డా.భాస్కర్‌నాయక్‌లు మంగళవారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించారు. మండల పరిధిలోని గోదావరి పరివాహక ప్రాంతం అయిన సున్నంబట్టి గ్రామాన్ని పడవపై వెళ్ళి వారు సందర్శించారు. అక్కడ వైద్యఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న యాంటీ లార్వాల్ ఆపరేషన్, ఫీవర్ సర్వే, హెల్త్ క్యాంపును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో వైద్య ఉన్నతాధికారులు మాట్లాడుతూ .. గ్రామంలోని ప్రజలందరూ కాచి చల్లార్చిన నీటినే తాగాలని, తాజాగా తయారు చేసిన ఆహారాన్ని తీసుకోవాలని, ఇండ్ల చుట్టూ నీరు నిల్వ లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా వైద్య ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని లేదా సమీప పీహెచ్‌సీకు తరలి రావాలని ప్రజలకు తెలిపారు.



అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ .. మెడికల్ సిబ్బందికి అవసరమైన మందులు, టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉంచాల్సిందిగా జిల్లా అధికారులను ఆదేశించారు. సున్నంబట్టి గ్రామం నుంచి పీహెచ్‌సీకు తరలించిన గర్భిణీ స్త్రీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాలు తగ్గే వరకు ఫీవర్ సర్వేలు, యాంటీలార్వా ఆపరేషన్‌ను కొనసాగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారివెంట జిల్లా ప్రోగ్రాం అధికారి డా.బాలాజీనాయక్, డా.చైతన్య, డా.స్పందన, దుమ్ముగూడెం వైద్యాధికారి డా.పుల్లారెడ్డి, మొబైల్ డాక్టర్ నాగరాజు, సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ, ఏఎన్ఎం శ్యామల, హెల్త్‌అసిస్టెంట్ ధర్మయ్య, పలువురు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీకి ఆపరేషన్ చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

**-తల్లి, బిడ్డ క్షేమం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు మంగళవారం తన వైద్యనిరతిని చాటుకున్నారు. వివరాలలోకి వెళితే .. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గైనకాలజిస్టు వైద్యుల కొరత ఉండగా అదే సమయంలో గర్భిణీ స్త్రీ పురిటినొప్పులతో ఇబ్బంది పడుతుందని శాసనసభ్యుడి దృష్టికి వచ్చింది. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డా.తెల్లం హుటాహుటిన ఏరియా ఆసుపత్రికి వెళ్ళి గర్భిణీకు సంబంధించి రిపోర్ట్స్‌ను పరీక్షించి, సమయానికి శస్త్ర చికిత్స చేశారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారు. వెంటనే స్పందించిన గర్భిణీ మహిళకు ప్రసవ చికిత్స చేసిన ఎమ్మెల్యే డా.తెల్లంకు కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## నూతన కరకట్ట పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం వద్ద గోదావరి పెరుగుతున్న నేపథ్యంలో కూనవరం రోడ్డు నందు నూతనంగా నిర్మించిన కరకట్ట పనులను మంగళవారం స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు పరిశీలించారు. పనులను తాత్కాలికంగా నిలిపి వేసి వరద నీరు భద్రాచలంలోకి రాకుండా రోడ్డును ఇసుక బస్తాలతో బ్లాక్ చేయాలని అధికారులను సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మండల నాయకులు కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెల తిరుపతిరావు, ఎం.డీ.నవాబ్, నర్రారాము, భీమవరపు వెంకటరెడ్డి, పుల్లగిరి నాగేంద్ర, జమీర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న నాటుసారా పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : అక్రమంగా తరలిస్తున్న నాటుసారాను దుమ్ముగూడెం పోలీసులు మంగళవారం స్వాధీన పరుచుకున్నారు. గోదావరి నది వరదలు, భారీ వర్షాల దృష్ట్యా మండలంలోని ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసే పనిలో భాగంగా దుమ్ముగూడెం సీఐ అశోక్‌బాబు ఆదేశాలతో హెడ్‌కానిస్టేబుల్ క్రిష్ణయ్య, గ్రామాల్లో తిరుగుతుండగా ... కాటాయిగూడెం గ్రామసమీపంలో ఒక వ్యక్తి తెల్లటి బస్తాను పెట్టుకుని ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, అట్టి వ్యక్తిని ఆపి పోలీసులు తనిఖీ చేశారు. అతని వద్ద నాటుసారా ఉండటాన్ని గమనించి స్వాధీనపరుచుకున్నారు. దుమ్ముగూడెం మండలం సుజ్ఞానపురం గ్రామానికి చెందిన భుక్యా వీరన్నగా గుర్తించారు. అతని వద్ద 100 లీటర్ల నాటుసారాను స్వాధీన పరుచుకుని అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఏఎస్సై సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పీహెచ్‌సీను సందర్శించిన వైద్యఉన్నతాధికారి

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలంలోని సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను వైద్య ఆరోగ్య శాఖ అడిషనల్ డైరెక్టర్ డా.అమర్‌సింగ్ మంగళవారం సందర్శించారు. గోదావరి వరదల ప్రభావిత ప్రాంతాలను, ముంపు గ్రామాలలో పారిశుద్ధ్యం, త్రాగునీరు సరఫరా, జ్వరాలు, ఆసుపత్రిలో తగిన మందులు తనిఖీ చేశారు. దగ్గరలో కాన్పు సమయం ఉన్న గర్భిణీ స్త్రీలను భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలింపు, గ్రామాలలో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డా.దివ్యనయనను ఆదేశించారు. వీరి వెంట జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డా.భాస్కర్‌నాయక్, జిల్లా ప్రోగ్రాం అధికారులు, డా.బాలాజీనాయక్, డా.చైతన్య, డా.స్పందన, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్‌లు వితరణ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మండలంలోని మోరంపల్లి బంజరలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ పాత్రికేయుడు మల్లారెడ్డి, పూర్వ విద్యార్థి హనీఫ్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులకు 20 ట్యూబ్‌లైట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆదినారాయణకు అందజేశారు. పాఠశాల అభివృద్ధిలో మేము కూడా పాలుపంచుకుంటామని 10 ఫ్యాన్‌లు కూడా ఇవ్వడానికి అంగీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్దన్, లీలా, బాలు, ఉమా, భాస్కర్, రవి, రమా, సుజాత, పద్మావతి, రాంప్రసాద్, శైలజ, బాబురావు, పాల్గొన్నారు.

## 28న సిద్దులు మాస్టారు - ఒక సిద్ధాంతం పుస్తకావిష్కరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : సిద్దులు మాస్టారు - ఒక సిద్ధాంతం పుస్తకాన్ని ఈ నెల 28వ తేదీన ఐటిడిఏ రోడ్డు నందు గోదావరి ఇన్ ఫంక్షన్‌హాల్‌లో ఆవిష్కరించనున్నట్లు రచయిత్రి డా.టీ.హిమబిందు, పుస్తక పరిచయకులు చిట్టి లలిత, సభాధ్యక్షులు ఎన్.సీ.హెచ్ చక్రవర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు హాజరవుతున్నారని, అదేవిధంగా రచయితలు, కవులు, కళాకారులు పాల్గొని కోరారు.

## గత పాలకులవి పచ్చి అబద్ధాలు

**-ముంపుకు శాశ్వత పరిష్కారం చూపుతామని మోసం**

**-సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



పదేళ్ళపాటు పరిపాలన సాగించిన గత పాలకులు పచ్చి అబద్దాలు చెప్పి ప్రజలను మోసం చేశారని, ప్రధానంగా గోదావరి ముంపు ప్రాంతాలకు ప్రత్యేక కాలనీలు కట్టించి శాశ్వత పరిష్కారాన్ని చూపుతామని హామీ ఇచ్చి వంచనకు గురి చేశారని, 2022 గోదావరి వరదల సమయంలో వరద బాధితులను పరామర్శించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్ తన నోటి ద్వారా ఇచ్చిన వాగ్దానాన్ని కూడా నెరవేర్చలేకపోయారని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా అన్నారు. గోదావరి వరదలు, వర్షాల కారణంగా ఇబ్బందుల్లో పడిన భద్రాచలం, బూర్గంపహాడ్ మండలాల్లోని పలు గ్రామాల్లో ఆయన సీపీఐ ప్రతినిధి బృందంతో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సుభాష్‌నగర్ కాలనీ శివారు ప్రాంతాలను పరిశీలించారు. ఈ ప్రాంతం వర్షాలు వచ్చి బురదమయంగా, రాత్రిపూట భయానకంగా మారుతోందని, దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికి అధికారులు ఎవ్వరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. దీంతో స్పందించిన పాషా అక్కడి నుంచి నేరుగా గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావుకు ఫోన్ చేసి డ్రైన్లు, రోడ్లు, విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలని చెప్పడంతో త్వరలో నివేదికలు తయారు చేసి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ .. గోదావరిముంపుకు గురయ్యే కాలనీలను మెరక ప్రాంతంలో అత్యాధునిక హంగులతో నిర్మిస్తామని చెప్పారని, ఆ మాట వారు అధికారంలో ఉన్నంత కాలం నెరవేర్చలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. శివారు ప్రాంతాల్లోకి నీరు వస్తుందని, స్లూయిస్‌ల లీకుల వల్ల నీరు కాలనీల్లోకి ప్రవేశిస్తుందని అన్నారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, ముత్యాల విశ్వనాథం, జిల్లా సమితి సభ్యులు మువ్వా వెంకటేశ్వరరావు, పేరాట శ్రీనివాస్, నలజాల సత్యనారాయణ, ఎస్.సుబ్బారెడ్డి, పట్టణ నాయకులు మారెడ్డి శివాజీ, సాధనపల్లి సతీష్, చిట్టిపోతుల కృష్ణయ్య, పితాని మన్నెం, కొక్కిరేణి అశోక్, శ్రీను, మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# తమ విజయాలను కళ్లుండి చూడలేని సబర్వాల్ పెద్ద దివ్యాంగురాలు

## - వెంటనే దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలి



*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*

దివ్యాంగులు సాధించిన విజయాలు కళ్లతో చూడలేని ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ పెద్ద దివ్యాంగురాలని, ఆమె ట్విటర్ ద్వారా చేసిన కామెంట్లపై వెంటనే దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలని టీవీపీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గుండపనేని సతీష్ డిమాండ్ చేశారు. మంగళవారం పోస్టాఫీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్లకు గంతలు కట్టుకొని తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం నాయకులు నిరసన తెలిపారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి వికలాంగులను కించపరిచే విధంగా ట్విటర్‌లో పోస్టు పెట్టిన ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని, వికలాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ సర్వీసులో వికలాంగులకు ఎందుకు రిజర్వేషన్ ఇవ్వాలని ట్విటర్ వేదికగా ప్రశ్నించడం ఆమె అవివేకానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, మాదిగ జేఏసీ అధ్యక్షుడు జోగారావు, బీజేపీ జిల్లా కన్వీనర్ కాటి నాగేశ్వరరావు, ఖాదర్‌బాబా, మేడి ప్రవీణ్, శైలజ, కళాబాబురెడ్డి, సురేష్, సాయిబాబా, శ్రీను, గట్ల రమేష్‌లు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# కేంద్ర బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలకే పెద్దపీట

*- తెలంగాణకు మాత్రం కేటాయింపు శూన్యం- మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ*




*కొత్తగూడెం, జూలై 23 - ప్రభాతవార్త:*

రూ.48,21,000 కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారని, బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది గుండుసున్నానేనని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో దాదాపు 35 హామీల పైన నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారని, అనేక సార్లు అభ్యర్థిసూనత లేఖలు కూడా రాశారని అయినా పట్టించుకోలేదన్నారు. ములుగు యూనివరినసటీకి అదనపు నిధులు బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదని, రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేదన్నారు. తెలంగాణ సీఎం, మంత్రులు వెళ్లి ఢిల్లీలో అడిగినా వాటిని కూడా పట్టించుకోలేదన్నారు. తెలంగాణలో 16 స్థానాలను బీజేపీ, కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీలకు ఇస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలని, 16 స్థానాలు ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు, బీహార్‌కు దక్కిన నిధులను చూసైనా తెలంగాణ ప్రజలు ఆలోచించాలన్నారు. పార్లమెంట్‌లో కూర్చున్న బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులు, ఒక్క మాట కూడా పార్లమెంట్‌లో మాట్లాడలేదన్నారు. ఇదే గులాబీ కండువా కప్పుకున్న ఎంపీలు పార్లమెంట్‌లో ఉంటే కేంద్ర వ్యతిరేక వైఖరిని గట్టిగా వ్యతిరేకించే వారని, 8 మంది ఎంపీలను ఇచ్చినా బీజేపీ ప్రభుత్వం గుండుసున్నా నిధులు ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ది చెప్తారన్నారు.

# రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి




*కొత్తగూడెం టౌన్, జూలై 23 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండవ ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్నటువంటి వారిని బేషరతుగా పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సమ్మె సందర్భంగా ఏఎన్ఎం ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తామని, గ్రాస్ శాలరీ ఇవ్వడం, పని ఒత్తిడి తగ్గించాలని అనే దానిపై ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, కానీ ఇంత వరకు ఆ కమిటీ సమావేశమైంది లేదని, ప్రస్తుతం ప్రభుత్వం సమస్యలపై నోరు మెదపడం లేదన్నారు. ఈ సమావేశంలో బానోత్ పార్వతి, ప్రియాంక, జ్యోతి, పుష్ప, రాములమ్మ, పద్మ, అరుణ, దేవిక, అరుణకుమారి, రాధా, రాణి, కౌసల్య పాల్గొన్నారు.

# భారతీయ మజ్దూర్ సంఘ్ 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



*కొత్తగూడెం, జూలై 23 - ప్రభాతవార్త:*

భారతీయ మజ్దూర్ సంఘ్ బీఎంఎస్ 70వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్‌సీఎంకేఎస్ కార్పోరేట్ ఉపాధ్యక్షుడు జీవీ కృష్ణారెడ్డి అధ్యక్షతన బీఎంఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఏబీకేఎంఎస్, బీఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ మాధవ్‌నాయక్ పాల్గొని జెండా ఎగురవేశారు. ఎస్‌సీఎంకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు రాంసింగ్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ... 1955 జూలై 23వ తేదీన మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నగరంలో ఆవిర్భవించిందని అన్నారు. ఈ రోజు నాటికి 69 సంవత్సరాలు పూర్తి చేసుకొని 70వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని అన్నారు. దేశంలోని కోటి యాభై లక్షల సభ్యత్వం కలిగిన పెద్ద కార్మిక సంఘం బీఎంఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంగం చందర్, మొగిలిపాక రవి, మోహన్‌రావు, సుందర్‌రావు, నాగేశ్వరరావు, ఠాకూర్, పి.నరేష్, శివకుమార్, భూక్యా

# వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం: ఎస్ఇ





*కొత్తగూడెం, జూలై 23 - ప్రభాతవార్త:*

వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే లక్ష్యంగా కొత్తగూడెం సర్కిల్ పరిధిలో కెపాసిటర్ బానయంకులు 76 పెట్టనట్లు ఎస్ఈ భీకం సింగ్ తెలిపారు. ఇంకను కెపాసిటర్ బ్యాంకులు 5 పెట్టనున్నట్లు వివరించారు. ఓల్టేజ్‌లో హెచ్చు తగ్గులు లేకుండా ఎంతగానో కెపాసిటర్ బ్యాంకులు ఉపయోగపడతాయని అన్నారు. కెపాసిటర్ బ్యాంకులు పెట్టడం వల్ల సబ్ స్టేషన్, లైన్లలో విద్యుత్ సరఫరాలో ఓవర్‌లోడ్ కాకుండా నియంత్రిస్తుందని అన్నారు. సబ్ స్టేషన్‌లలో 1.0 ఎంవీఏఆర్, 2.0 ఏంవీఏఆర్ కెపాసిటర్లు పెడుతున్నామని, అలాగే 11 కేవీ లైన్లలో 600 కేవీఆర్ కెపాసిటర్లు అమర్చడం వల్ల పవర్ ఫాక్టర్ మెరుగు పడుతుందన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు, పారిశ్రామిక ఫీడర్లకు లో ఓల్టేజీ వల్ల మోటార్లు కాలిపోకుండా ఉండేందుకు కెపాసిటర్ బ్యాంకులు దోహద పడతాయన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థలో రియాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫ్యాక్టర్ గణనీయంగా మెరుగు పరనచడానికి కెపాసిటర్ బ్యాంకులు దోహదపడతాయని అన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని అన్నారు.

# మహిళా చట్టాలపై అవగాహన



*కొత్తగూడెం టౌన్, జూలై 23 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో సమాజంలో జరుగుతున్న మహిళలపై గృహహింస, బాల్య వివాహాలు వీటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా చట్టాల గురించి ఉమెన్స్ వెల్ఫేర్ చైల్డ్ అధికారిణి సాహితి క్షుణ్ణంగా వివరించారు. వార్డులో ఏ మహిళకైనా అన్యాయం జరిగితే తమకు సమాచారం ఇవ్వాలని, తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్‌వాడీ టీచర్‌లు పద్మావతి, శేషుకుమారి, లావణ్య, ఆర్పీలు లలిత, ఝాన్సీ రాణి, వార్డు కౌన్సిలర్ అంబుల వేణు, వార్డు మహిళలు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతమవ్వాలి

*కొత్తగూడెం కలెక్టరేట్, జూలై23 - ప్రభాతవార్త:*

మహిళలు ఆర్థికంగా బలోపేతమవ్వాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో మహిళా శక్తి పథకంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎంలు, మెప్మా సిబ్బంది. సెర్ప్ డీపీఎంలు, పరిశ్రమలశాఖ, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు మహిళలకు జీవనోపాధిని కల్పించాలని, వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. మహిళలు చిరు వ్యాపారాలు,పరిశ్రమల స్థాపనతో ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చున్నారు.



ఆహార పరిశ్రమలో ఉన్న అవకాశాలు, డిమాండ్‌ను గుర్తించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరిశ్రమల స్థాపనకు కావాల్సిన శిక్షణను అందిస్తామని, మహిళా సంఘాలకు అవగాహన ఉన్న పరిశ్రమలను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో విద్యాచందన, పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య, లీడ్‌బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తల్లిబిడ్డలకు మరింత మెరుగైన వైద్యసేవలను అందించాలి

*కొత్తగూడెం కలెక్టరేట్, జూలై23 - ప్రభాతవార్త:*

తల్లిబిడ్డ ఆరోగ్యానికి మరింత మెరుగైన వైద్యసేవలను అందించాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. మంగళవారం రామవరంలోని మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఓపీబ్లాక్ పోస్టు ఆపరేటీవ్ వార్డు, పిల్లల ఓపీ, ఆరోగ్యమిత్ర మందులు ఇచ్చేగది, పోస్టు సెటల్ వార్డు, రిసెప్షన్‌లను పరిశీలించారు. వైద్యసేవలను పొందుతున్న వారితో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు.



వైద్యసిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావాలని సూచించారు. ఆస్పత్రిలో సహజకాన్పులకు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. మరిన్ని సదుపాయాలను, చేపట్టాల్సిన పనులకు సంబందించిన నివేదికలను సమర్పించాలని అధికారులకు సూచించారు.

## పారిశుధ్య పనులు ముమ్మరంగా నిర్వహించాలి

చుంచుపల్లి, జూలై 23 - (ప్రభాతవార్త):

ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలకు అంటురోగాలు బారిన పడకుండా ఉండేందుకు పారిశుధ్య పనులు చేపట్టాలని ఎంపీడీవో అశోక్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని పంచాయతీల్లో జరుగుతునన డ్రైడే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ, ఐకేపీ అందరూ కూడా బృందాలుగా విడిపోయి పంచాయతీలోని ప్రతీ ఇంటింటికి తిరుగుతూ భారీ వర్షాలు కురుస్తున్నందున ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఆయన వెంట ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఈజీఎస్ ఈసీ పిల్లి నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ

లక్ష్మీదేవిపల్లి, జూలై 23 - (ప్రభాతవార్త):

హరిమిత్ర అవార్డు గ్రహీత, సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో శ్రీనగర్ పంచాయతీలోని ప్రతీ ఇంటికి మంగళవారం ఆరు మొక్కలనుపంపిణీ చేశారు. ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించుకోవాలని చెప్పారు. గ్రామం సస్యశ్యామలంగా ఉంటుందని, మొక్కలు మానవాళి మనుగడకు జీవనాధారం అని అన్నారు. గరిమెళ్లపాడు నర్సరీ నుంచి కూడా స్వయంగా మొక్కలు తెచ్చి ఆమె ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లు కొండల్‌రావు, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, బిలన కలెక్టర్ లక్ష్మణ్, శానిటేషన్ వర్కర్లు జయ, పూర్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొత్వాలను సన్మానించిన కేటీపీఎస్ ఇంజనీర్లు

పాల్వంచ టౌన్, (ప్రభాతవార్త):



రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా నియమితులైన డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావును కేటీపీఎస్ పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. పాల్వంచలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జెన్కో ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, సీతారాంరెడ్డి, రాధాకృష్ణ, నాగశ్రీ, రాజేందర్, జోనల్ సెక్రటరీ శ్యాం సుందర్‌లు పాల్గొన్నారు.

## తీవ్ర వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

పాల్వంచ టౌన్, జూలై 23 - (ప్రభాతవార్త):

గత పదిరోజులుగా తీవ్ర వర్షాలతో రైతులు వేసుకున్న పంటలు కొట్టుకుపోయాయని, అధికారులు నష్టాన్ని అంచనావేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతాంగాన్ని ఆదుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కిన్నెరసాని పరివాహక ప్రాంతాలైన రంగాపురం, నాగారం కాలనీలలోని రైతులు వేసుకున్న వరి, పత్తి పంటలు కొట్టుకుపోయాయి, ఆ ప్రాంత రైతులు, ప్రజా ప్రతినిధులు కొత్వాల దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన వ్యవసాయశాఖ అధికారులతో కలిసి పర్యటించారు. కొట్టుకు పోయిన వరి, పత్తి పంటలను పరిశీలించారు. కొత్వాల మాట్లాడుతూ... వ్యవసాయ శాఖా, రెవెన్యూ శాఖల అధికారులు మండలంలో పర్యటించి, పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాలన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగం సంక్షేమానికి కట్టుబడి ఉందని, అధికారులు నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, నివేదికలు పంపడంలో అలసత్వం లేకుండా వెంటనే ప్రభుత్వానికి నివేదికలు పంపాలని కొత్వాల కోరారు. ఈ సందరభంగా నాగారం కాలనీలో వరి నాట్లు వేస్తున్న గిరిజన మహిళలతో కలిసి ఆయన వరి నాట్లు వేశారు. ఈ కార్యక్రమంలో ఏవో శంబో శంకర్, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, బాదర్ల జోషి, పాబోలు నాగేశ్వరరావు, భరత్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై డీఎంహెచ్‌కు వినతి

పాల్వంచ, జూలై 23 - (ప్రభాతవార్త):



బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై డీఎంహెచ్‌వో కార్యాలయంలో వినతి పత్రాన్ని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో అందజేశారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... జిల్లాలోని 23 మండలాల్లో, పట్టణాల్లో వర్షాకాలంలో వచ్చే వరదల వల్ల, పారిశుధ్య లోపం వల్ల ప్రజలకు అనేక రకాల రుగ్మతలు వచ్చే అవకాశం ఉందని, కనుక జిల్లాలో ఈ మధ్య కురిసిన వర్షాల వల్ల చాలా ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా దోమలు విపరీతంగా పెరిగి రకరకాల జ్వరాలు వస్తున్నాయని, ఈ సీజన్‌లో టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, డయేరియా, వైరల్ ఫీవర్‌లు వస్తున్నాయని, కనుక ఈ జిల్లాలోని ప్రతీ గ్రామంలో ప్రతీ మున్సిపాలిటీలో వార్డుల్లో రకరకాల నమూనాలు సేకరించి పరీక్షలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొడుగు శ్రీధర్, మాలోత్ గాంధీ నాయక్, విజయ్, ఖమురుద్దీన్‌లు పాల్గొన్నారు.

## రైతులందరికీ షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి



జూలూరుపాడు, జూలై 23 - (ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినర రుణమాఫీ జూలూరుపాడు మండలంలో రైతులకు అందని ద్రాక్షగా మిగిలింది. ఇప్పటికే జూలూరుపాడు మండలంలో గత 14 దఫాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన రైతుబంధు జూలూరుపాడు మండల వేలాది మంది రైతులకు అందడం లేదని నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో పట్టాదారు పాస్‌బుక్ మాన్యువల్ చేస్తూ రుణమాఫీ లిస్టును ప్రకటించారు కానీ జూలూరుపాడు మండలంలోని అనేక మంది రైతులు పట్టాదారు పాస్‌బుక్ లేకుండానే ఉమ్మడి ఏపీలో ఉన్నప్పుడు మాన్యువల్ పానీ ఆధారంగా రుణాలు పొంది ఉన్నారని, ఒక పక్క రైతుబంధు రాక, ఇప్పుడు రుణమాఫీ జాబితాలో పేరు లేకుండా ఉన్నందుకు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వారి పేర్లను కూడా చేర్చి రుణమాఫీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వలమల చంద్రరావు, గార్లపాటి వెంకటి, మధు, ఇల్లంగి సీతారాములు, బోడా అభిమిత్ర, దరావత్ రమేష్, జరుకుల మల్లయ్య, బొల్లి లక్ష్మయ్య పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి




కొత్తగూడెం, జూలై 23 - (ప్రభాతవార్త):

జూలూరుపాడులో రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి సూచించారు. ఖమ్మనం - భద్రాచలం ప్రధాన రహదారిపై స్థానిక పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరూ పోలీసులకు సహకరించాలన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా డ్రైనేజీ కాలువలపై నిర్మించిన రేకుల షెడ్లు, నేమ్ బోర్డులను తొలగించాలని అన్నారు. నిబంధనలు పాటించని దుకాణాల యజమానులపై చర్యలు తీసుకోవడం తప్పదన్నారు. రద్దీగా ఉండే ప్రాంతాలను గుర్తించి బారికేడ్లను కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆయన వెంట ఎస్సై రాణా ప్రతాప్, సిబ్బంది ఉన్నారు.



## అనుమానిత వ్యక్తులు తారసపడితే సమాధానం ఇవ్వాలి

కొత్తగూడెం, జూలై 23 - (ప్రభాతవార్త):

మండలంలోని గ్రామాల్లో రాత్రి వేళ ఎవరైనా అనుమానిత వ్యక్తులు తారసపడితే వెంటనే సమాచారం ఇవ్వాలని జూలూరుపాడు ఎస్సై బానోత్ రాణా ప్రతాప్ పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి పడమటి నర్సాపురంలో ద్విచక్రవాహనం చోరీకి గురవడంతో యజమాని లేళ్ల అప్పిరెడ్డి ఫిర్యాదు మేరకు మంగళవారం సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లారు. నేర స్థలాన్ని పరిశీలించి క్లూస్ సేకరించామన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసిదర్యాప్తు




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## చంద్రశేఖర్ ఆశయ సాధనకోసం పోరాడాలి

ములకలపల్లి, జూలై 20 (ప్రభాతవార్త):



పేదల పక్షపాతి, సమ సమాజ స్థాపకై పోరాడిన విప్లవోద్యమమార్గదర్శి కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆశయ సాధనకోసం ప్రతీ ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంధా జిల్లా కార్యవర్గ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ముత్యాలంపాడు గ్రామంలో మంగళవారం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన రాయల చంద్రశేఖర్ సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రాయల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్‌లైన్ జాతీయ నాయకులు, కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అయిన రాయల మరణం విప్లవోద్యమానికి తీరని లోటని ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఆయన 50ఏళ్ళ విప్లవోద్యమంలో ప్రజల కోసం ఎనలేని త్యాగాలు చేశారని ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం కార్యకర్తలు, ప్రజలు పోరాడాలని అన్నారు. 1975లో ఎమర్జన్సీ కాలంలో విప్లవోద్యమ నిర్మాణం కోసం రహస్య జీవితం గడిపి పార్టీ ఇచ్చిన పనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో దళంలో పనిచేస్తూ పోడుభూముల కోసం పోరాటాలు చేశారని అన్నారు. రాష్ట్ర స్థాయిలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో రైతాంగ ఉద్యమం కోసం కృషిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్లూరి కిషోర్, కోర్స రామకృష్ణ, కల్లూరి పద్మ, ఈసం బాబూరావు, ఈసం అశోక్, కారం బాలరాజు, పొడియం రాజు, శివ, రామకృష్ణ, విజయ్, మడకం నాగేష్, పుల్లయ్య, ముత్యాలరావు, సీతారాములు, నాగేష్, రంగారావు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న గుంతలకు మరమ్మత్తులు



ములకలపల్లి, జూలై 23 (ప్రభాతవార్త):

మండలంలోని ప్రధాన రహదారులపై ప్రమాదకరంగా ఉన్న గుంతలను పోలీస శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మరమ్మత్తులు చేపట్టారు. ఇటీవల కురిసన భారీ వర్షాలకు మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడు నుండి కొత్తగంగారం అటవీ ప్రాంతం వరకూ పలుచోట్ల భారీ గుంతలు పడి ప్రమాదకరంగా మారాయి. ఈ భారీ గుంతలతో వాహన దారులు తరచూ ప్రమాదాలకు గురి అవుతుండగా ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. తాజాగా మంగళవారం ఉదయం కూడా ఓ కార్ ప్రమాదానికి గుర్రైంది. ప్రమాదాల నివారణలో భాగంగా ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు నుండి గంగారం అడవి ప్రాంతం వరకూ ఉన్న భారీ గుంతలను మంగళవారం యుద్ధప్రాతిపదికన పూడ్చారు. రాత్రి సమయం వరకూ ఎస్ఐ రాజశేఖర్ పర్యవేక్షణలో ప్రమాదాలకు నిలయంగా ఉన్న గుంతలను పూడ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తిరుపతిరావు, నవీన్, స్థానికులు ఉన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

కొత్తగూడెం, జూలై 23 - (ప్రభాతవార్త):



ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ భారత్ లక్ష్యంగా ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా నిలిపేం దుకు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా బడ్జెట్‌లో కేటాయింపులు ఉన్నాయి. ఈ బడ్జెట్‌లో ముద్ర రుణాల పరిమితిని రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు పెంచారని, నూతనంగా ఉద్యోగాల్లో చేరే యువతకు కేంద్ర ప్రభుత్వం రూ.15 వేల ప్రోత్సాహకం ,మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి నైపుణ్యం, సమగ్ర వనరుల అభివృద్ధి, పట్టణాభివృద్ధి లాంటి రంగాలకు భారీగా నిధులు కేటాయించారని హర్షం వ్యక్తం చేశారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

## కలెక్టర్ ముజామిల్లాఖాన్

*ఎర్రుపాలెం, జూలై 23, ప్రభాతవార్త :*

మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజామిల్లాఖాన్ మంగళవారం పేర్కొన్నారు. మీనవోలు గ్రామంలోని నాలెడ్జి సెంటర్‌లో ఇందిరా మహిళా డైరీపై నిర్వహించిన సదస్సులో కలెక్టర్ మహిళా సమైఖ్య సభ్యులకు అవగాహన కల్పించారు. మహిళలను పారిశ్రామి కవేత్తలుగా తీర్చిదిద్దేలా ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రారంభించే వ్యాపారంపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు.









. మహిళా సంఘాలచే మహిళా శక్తి కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేసి పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్‌లు తయారు చేసుకున్నామన్నారు. మహిళలు వ్యాపారాన్ని ప్రారంభించే ముందు, ఉత్పత్తి అయ్యే వస్తువులకు సంబందించి డిమాండ్, మార్కెటింగ్‌కు సంబంధించి కార్యాచరణపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. మహిళా సంఘాలన్నీ ఒకేచోట ఒకే విధమైన వ్యాపారాలను నిర్వహించడం కాకుండా ఆయా ప్రదేశాల డిమాండ్, మార్కెటింగ్ పరిస్థితులకు అనుగుణంగా వ్యాపారాలను ప్రారంభించాలన్నారు. వ్యాపారాన్ని సమిష్టిగా నిర్వహించడమే కాకుండా వ్యాపార వృద్ధి కూడా సంపూర్ణ సహకారంతో, పరస్పర అవగాహనతో ఏలాంటి అపోహలకు తావులేకుండా చేపట్టినప్పుడే అద్భుతమైన విజయాన్ని చవిచూడగల్గుతామన్నారు. మంచి నాణ్యతతో డిమాండ్‌కు తగ్గ సరఫరా అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని చూరగొని వ్యాపారాన్ని దినదినాభివృద్ధి చేసుకోవాలన్నారు. వ్యాపారాన్ని ఎక్కడ ప్రారంభించాలనుకున్న మన సామర్థ్యం, తోటివారి సహాకరం, నిజాయితీ గురించి స్పష్టమైన అవగాహన పొందాలన్నారు. వ్యాపారాన్ని సునాయాసంగా లాభసాటిగా మార్చుకోగలిగే ధీమాతో మహిళా సంఘాలన్నీ సమన్వయంతో ఆదర్శంగా ముందుకు సాగాలన్నారు. మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో మీ సేవా కేంద్రాలు, ఈవెంట్ మేనేజ్‌మెంట్, డైరీలు, డైరీ వ్యాపారాలు, క్యాంటీన్ల ఏర్పాటు, బ్యూటీ పార్లర్‌లు ఏర్పాటు తదితర అన్ని రకాల ఉపాధి కల్పనకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించడంతో పాటు రుణ సౌకర్యాన్ని కూడా కల్పిస్తుందని తెలిపారు. మహిళలతో అభిప్రాయాలు, వారి అనుభవం, ఆలోచనలను కలెక్టర్ పంచుకున్నారు. మిల్క్ డైరీ నడుపుతున్న కేంద్ర నిర్వాహకులు మహాబూబ్‌తో ముచ్చటించారు. డైరీ వ్యాపారం నిర్వహణ, లాభనష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. నాలెడ్జి కేంద్రం వద్ద మొక్కలు నాటారు. ఎర్రుపాలెంలో నిరపయోగంగా ఉన్న గ్రామ పంచాయితీ భవనాన్ని పరిశీలించారు. ప్రస్తుతం నడుస్తున్న బిల్డింగ్ కేంద్రాన్ని భవనంలోకి మార్చడానికి మిల్క్ సిలీంగ్ సెంటర్ ఏర్పాటుకు అనుకూలతను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డీఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి వేణుమనోహార్, డీఎల్డీవో కే కిషోర్, అడిషనల్ డీఆర్డీవో మహమ్మద్ నూరుద్దీన్, ఎర్రుపాలెం మండల తహాశీల్దార్ ఉషాశారద, ఎంపీడీవో సురేందర్, ఖమ్మం విజయ డైరీ మేనేజర్ సిద్దేశ్వర్, గౌతమి, జిల్లా సమైఖ్య అధ్యక్షురాలు టి సుహాసిని, ఇందిరా డైరీ అధ్యక్షురాలు అన్నపూర్ణ, డీపీఎం, ఏపీఎంలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## మున్సిపాలిటీ సిబ్బందికి వైద్యపరిక్షలు




*మధిర,జూలై23ప్రభాతవార్త*

మధిర మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న అధికారులు,సిబ్బంది, పారిశుద్ధ్యకార్మికులకు మంగళవారం ప్రత్యేకవైద్యశిబిరాన్ని ఏర్పాటుచేసిన పరిక్షలను నిర్వహించారు.దెందుకూరు పిహెచ్‌సి వైద్యాధికారి పృధ్వినాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈశిబిరాన్ని ఛైర్‌పర్సన్ మొండితోకలతజయాకర్ కమీషనర్ అహ్మద్‌షఫీఉల్లా ప్రారంభించారు. వైద్యులు హేమలత,జాహ్నవిలతో పాటు వైద్యసిబ్బంది ప్రతిఒక్కరికి బిపి,షుగర్ పరిక్షలను, పలువురి రక్తశాంపుళ్ళను సేకరించారు. అవసరమైన మందులను ఉచితంగా అందచేసారు. ఈసందర్భంగా ఛైర్‌పర్సన్ లత మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాల సీజన్ నేపధ్యంలో ముందస్తు చర్యల్లో బాగంగా మున్సిపల్ యంత్రాంగానికి అవసరమైన వైద్యపరిక్షలను చేయించాలన్న ఆలోచనతో వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేయించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ యంత్రాంగం పాల్గొన్నారు.

## రక్తదానశిబిరం విజయవంతం

*మధిర,జూలై23ప్రభాతవార్త*



ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యచికిత్సలను పొందే రోగులు,గర్బిణీస్త్రీలు,రక్తహీనత కలిగిన వారికోసం లైఫ్ఆఫ్‌గివింగ్ ఫౌండేషన్,రైట్‌పాత్‌హ్యూమానిటీ ట్రస్ట్ సంయుక్తంగా మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన రక్తదానశిబిరం విజయవంతమైంది. శిబిరాన్ని మధిర సిఐ డి.మధు, ఆసుపత్రివైద్యుడు అనిల్‌కుమార్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మంచి ఉద్దేశ్యంతో వైద్యశిబిరాన్ని నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఆరోగ్యకరమైన ప్రతి ఒక్కరు ప్రతి 90రోజులకోమారు రక్తదానం చేయవచ్చునని అన్నారు. ఖమ్మం ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్‌బ్యాంక్ వారు దాతలనుండి 30 ప్యాకెట్ల రక్తాన్ని సేకరించారు. దాతలకు కాంగ్రెస్‌పార్టీ నాయకులు సూరంశెట్టికిశోర్,పాటిబండ్లసత్యంబాబు,అద్దంకిరవి తదితరులు పండ్లు,జ్యూస్‌లను పంపిణీచేసారు. ఈకార్యక్రమంలో డా.పృధ్వీనాయక్, ఫౌండేషన్ బాద్యులు ఫైమూన్,ఎహెరారాజు, కోనన‌ర్సింహారావు, కోమటిడిశ్రీనివాసరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కస్తూరిభాయ్ పాఠశాలలో భోజన వసతులు, పరిశీలన



*ఎర్రుపాలెం జూలై 23, ప్రభాతవార్త :*

జిల్లా దళజత మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నూతక్కి నర్సింహారావు, రామిశెట్టి నాగేశ్వరరావు, వీరస్వామి జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు రీగన్, అదికార ప్రతినిధి ఎస్సీ మోర్చా ప్రకాష్, వెంకట్ అచ్చారావు, కృష్ణారెడ్డి, వేముల శ్రీకాంత్, కన్నా రామకృష్ణ, ఎస్సీ మోర్చా మండల అద్యక్షుడు పురుషోత్తం, ఎర్రుపాలెం గురుకుల ఎస్సీ స్కూల్ బాలురు, ఎస్సీ హాస్టల్ కస్తూరిబాయ్ స్కూలు యొక్క భోజన వసతులు, బాత్రూమ్స్, శానిటైజర్ మొదలుకున్నవి ఖమ్మం జిల్లా ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో పరిశీలించారు.

## ఎస్ఐగా బాలస్వామికి పదోన్నతి

*బోనకల్, జూలై 23, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని స్థానిక పోలీసు స్టేషన్‌లో గత రెండు సంవత్సరాలుగా ఎఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న దారెల్లి బాలస్వామి ఎస్ఐగా పదోన్నతి పొందారు. పదోన్నతిపై ఎస్ఐగా కొత్తగూడెం జిల్లాకు వెళ్లుతున్నట్లు ఆయన తెలిపారు. 41 సంవత్సరాలుగా పోలీసు విధుల్లో పని చేస్తున్నట్టు తెలిపారు. బాలస్వామి స్వగ్రామం చింతకాని. తనకు పదోన్నతి కల్పించిన ప్రభుత్వానికి, జిల్లా పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. పదోన్నతి పొందడం పట్ల రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## మొక్కలు, చెట్లు, జీవరాశికి చుట్టాలు: హెచ్‌ఎం





*బోనకల్, జూలై 23, ప్రభాతవార్త*

సృష్టిలో ఆక్సిజన్‌ని ఇచ్చే శక్తి సహజ సిద్ధంగా చెట్లకు ఉందని హెచ్‌ఎం ప్రభావతి అన్నారు. తమ్మారపు వెంకట కోటయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం న్యూలక్షనయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 9వేల మొక్కలు, టామాటా నారు. వంగనారు మొక్కలు గోవిందాపురం (లక్ష్మీపురం)లో పంపిణీ చేశారు. ఈ మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని హెచ్‌ఎం ప్రభావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సృష్టిలో పంచభూతాలు ఉన్న మనుషుల ప్రాణుల మనుగడకు ఆక్సిజన్ అవసరం అని ఆమె అన్నారు. ఆ ఆక్సిజన్ మొక్కలు, చెట్ల నుంచే వస్తుందని పేర్కొన్నారు. సకాలంలో వర్షాలు రావాలి అంటే పర్యావరణ సమతుల్యం అవసరం అని ఆమె అన్నారు. ప్రకృతిని పర్యావరణాన్ని పరిరక్షించుకోకపోతే విపరీతమైన వర్షాలు, అనావృష్టి, కరువు వచ్చి మానవ జీవన రాశి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గరిడేపల్లి సత్యనారాయణ, రజక సంఘాల జిల్లా నాయకులు గరిడేపల్లి రవి, సిపిఎం నాయకులు కోట కాటయ్య, ఉన్నత విద్యావంతులు సోషల్ వర్కర్ కోట కిశోర్, రైతు సంఘాల నాయకులు జక్కుల రామారావు, టీచర్లు బాలస్వామి, వీరబాబు, కె.బాబు, ఉపాధ్యాయులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం విజయవంతం

*మధిరరూరల్, జూలై 23, ప్రభాతవార్త:*



లైఫ్ ఆఫ్ గివింగ్ పౌండేషన్, రైట్ పాత్ హ్యూమానిటీ టీవీ ట్రస్ట్ చైర్మన్ షేక్.గౌస్ మోహినుద్దీన్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని సీఐ మధు ప్రారంభించారు. సీఐ మధు మాట్లాడుతూ ప్రతి 90రోజులకోసారి ఆరోగ్యవంతులందరూ విరివిగా రక్తదానం చేయవచ్చునని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందే గర్భిణీ స్త్రీలకు, మేజర్ ఆపరేషన్ చేయించుకునే రక్తహీనతతో బాధపడే వారికి రక్తం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులన్నీ ఆయన అభినందించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పాటిబండ్ల సత్యంబాబులు రక్తదాతలకు పండ్లు పంపిణీ చేశారు. డాక్టర్ పృథ్వీనాయక్, లైఫ్ ఆఫ్ గివింగ్ పౌండేషన్ చైర్మన్ ఫైమున్ చేతులమీదుగా రక్తదాతలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మధిర సివిల్ ఆసుపత్రి డాక్టర్ అనిల్‌కుమార్, రాజు, కోనా నర్సింహారావు, కె.శ్రీను, వైద్యసిబ్బంది గోవిందు, సందీప్, శ్రీను, షేక్.మహబూబ్, శ్రీధర్, ఇనాయత్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

*మధిరరూరల్, జూలై 23, ప్రభాతవార్త:*

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలు విడుదల చేసి పీఆర్‌సీని తక్షణమే అమలుచేయాలని, మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు కోరారు. మంగళవారం రామచంద్రాపురం, రొంపిమళ్ల, వంగవీడు, సిరిపురం, మాటూరు, మర్లపాడు, నిధానపురం గ్రామాల్లోని పాఠశాలల్లో పీఆర్టీయూ 2024 సభ్యత్వ నమోదును నిర్వహించారు. పాఠశాలలు ప్రారంభమైన కొద్దిరోజుల్లోనే ఉపాధ్యాయులు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయ ప్రమోషన్లు, బదిలీలు చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్.మోహన్‌రెడ్డి, డి.వెం కటేశ్వర రావు, ఆర్.బ్రహ్మారెడ్డి, కొమ్ము శ్రీనివాసరావు, సీహెచ్‌వీ.రవి కుమార్, జి.కిరణ్‌కుమార్‌తూమాటి కృష్ణారెడ్డి, శాంతబాబు, జమీర్, శర్మ, కేవీ.లక్ష్మీరాజ్యం, ఎస్‌డీ గుల్జార్, ఏ.అరుణశ్రీ, పీడీపీ.జ్యోతి పాల్గొన్నారు.

# మా గోడు పట్టించుకోండి సార్లు

**-ఆ గ్రామ గిరిజనుల వేడుకోలు**
**-అనారోగ్యం వచ్చిందంటే భుజాలపైన కావిడి కట్టి మోసుకెళ్లాల్సిందే**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :** సారపాక పంచాయతీ పరిధిలోని శ్రీరాంపురం ఎస్టీ కాలనీకు వెళ్ళాలంటే సరైన రోడ్డు మార్గం లేక ఆ గ్రామ గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యం వచ్చిందంటే కావిడి కట్టి భుజాలపై మోసుకుంటూ రోడ్డుకు తీసుకుని రావాల్సిందే. మా గోడు పట్టించుకోండి సారూ అంటూ ఆ గిరిజనులు వేడుకుంటున్నారు. సంవత్సరం క్రితం ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది అయినా ఆ గ్రామానికి సరైన రోడ్డు మార్గం నేటికి లేకపోవడంతో వాళ్ల ఆవేదన చెందుతున్నారు. గతవారం క్రితం ఓ వ్యక్తికి జ్వరం వస్తే కావిడిపై మోసుకుని రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదే సమయంలో సీపీఐ నాయకుడు ముప్పా వెంకటేశ్వరరావు ఔదార్యం చాటుతూ తన ట్రాక్టర్‌పై తీసుకెళ్లి వైద్యం చేయించారు. భద్రాచలం ఐటిడిఏ ఉన్నప్పటికి గిరిజనులకు సరైన మార్గం లేకపోవడం గమనార్హం. వర్షాకాలం వచ్చిందంటే బురద రోడ్డు మారగనం గాని, సారపాక రావాల్సిందే. 35 సంవత్సరాల నుంచి ఆ గ్రామంలో గిరిజనులు నివసిస్తున్న ఎన్నికలప్పుడు హామీలు ఇవ్వడమే తప్ప వాటిని నెరవేర్చడం లేదని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. మమ్మల్ని పట్టించుకోండి సారూ .. మాకు రోడ్డు మార్గం కల్పించడం అంటూ అధికారులను, ప్రజాప్రతినిదులను వేడుకుంటున్నారు. ఇదే



క్రమంలో బూర్గంపహాడ్ మండలం సారపాక శ్రీరంపురం ఎస్టీ కాలనీ గిరిజన మహిళలకు రెండు రోజుల నుంచి ఆరోగ్యం బాగలేక లేవలేని స్థితిలో ఉన్న మహిళను సోమవారం కావిడిపై బురదలోనే మోసుకుంటూ రోడ్డు మార్గాన తీసుకొచ్చారు. ఈ వర్షాకాలం అంతా ఇలాగే బాధపడాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని ఆ గ్రామానికి రోడ్డు మార్గం కల్పించాలని వారు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**-మానవత్వం చాటుకున్న ఎస్సై రాజేష్**

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళను కావాడిపై తీసుకొస్తున్న విషయం తెలుసుకుని బూర్గంపహాడ్ ఎస్సై దగ్గరుండి 108లో ఆసుపత్రికు పంపించి మానవత్వాన్ని చాటుకున్నారు. గిరిజన మహిళకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రభుత్వ వైద్యులకు చరవాణి ద్వారా తెలియజేశారు. అదేవిధంగా శ్రీరాంపురం ఎస్టీ కాలనీ గిరిజనులు ఈ వర్షాకాలం సరైన రోడ్డు మార్గం లేక కావిడి కట్టుకుని రోగిని హాస్పిటల్‌కు తీసుకుని వెళ్లే పరిస్థితి ఏర్పడిందని వారికి సరైన రోడ్డు మార్గం



కల్పించే విధంగా అధికారులు దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. గోదావరి వరదలు వస్తున్న క్రమంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ విధుల పట్ల అంత బిజీగా ఉన్న అటుగా వెళ్తున్న బూర్గంపహాడ్ ఎస్సై రాజేష్ ఎస్టీ కాలనీ నుంచి మెయిన్ రోడ్డుకు కావిడి మీద ఆరోగ్యం బాగాలేని మహిళను తీసుకు వస్తున్న గిరిజనులను చూసి ఆగి ఏమైందని విషయం తెలుసుకుని సకాలంలో స్పందించి ప్రభుత్వం డాక్టర్‌తో 108 వారితో మాట్లాడి దగ్గరుండి హాస్పిటల్‌కు పంపించినందుకు శ్రీరాంపురం ఎస్టీ కాలనీను గిరిజనులు ఎస్సైరాజేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీయం తీరుతో తాళలేకపోతున్నా..

**4నెలల నుంచి జీతం ఇవ్వకుండా ఏడిపిస్తున్నాడు**
**కుటుంబ పోషణ భారమైపోతున్నది**
**20సంవత్సరాలు నుంచి ఉద్యోగం చేస్తున్నాను**
**రూ. 1,500ల నుంచి పని చేశాను**
**తొలగించటం కోసం మండల సమైక్య సభ్యులను ఉసిగొలుపుతున్నాడు**
**మనోవేధనలో ఏకౌంటెంట్ గాధ**
**పట్టించుకోని జిల్లా ఉన్నతాధికారులు**

**చింతకాని, జూలై 23, ప్రభాతవార్త ః** శ్రీ చెన్నకేశవ మహిళా మండలి సమైఖ్య ఏర్పడిన దగ్గర నుంచి రూ. 1,500లు జీతం తీసుకొని నేటి వరకు సుమారు 20సంవత్సరాలు ఎకౌంటెంట్‌గా పనిచేశానని... అలాంటి నన్ను నిత్య కళ్యాణం పచ్చ తోరణంల ప్రతిరోజు ఏడిపిస్తూ నా మానసిక స్దితిని దెబ్బతీస్తున్నాడని అలా ఒక నెల కాదు... 2నెలలు కాదు.. ఏకంగా 5నెలలలు నుండి తీవ్ర స్థాయిలో వేధింపులకు గురి చేస్తున్నా గాని భరించుకుంటూ వచ్చానని అయినా ఏపీఎం తీరులో ఎటువంటి మార్పు రాకపోగా మండల సమైఖ్య సభ్యుల్ని ఉసిగొల్పి నన్ను ఉద్యోగం నుంచి తీసివేసేందుకు ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నాడని... అంతే కాకుండా నీకు జీతం ఇచ్చేది లేదంటూ.. నువ్వెందుకు అసలు ఆఫీస్ వస్తున్నావో అర్ధం కావడం లేదంటూ... నానా రకాల మాటలతో ఇబ్బందులకు గురి చేస్తూ వేధిస్తున్నాడని, ఆ వేధింపులు భరించలేకపోతున్నానని బోరున విలపిస్తున్న పరిస్దితి నెలకొంది. వవరాలోకి వెళ్ళే చింతకాని శ్రీ చెన్నకేశవ మండల మహిళా సమాఖ్యలో



గత 20సంవత్సరాల నుంచి ఏకౌంటెంట్‌గా చింతకాని గ్రామానికి చెందిన అరుణ పనిచేస్తున్నది 2దశాబ్దాల కాలం నుంచి ఈ సమాఖ్యలో పనిచేస్తున్నా గాని నా పనితీరులో విధులలో ఎక్కడ అవకతవకలు జరగలేదని ఆమె తెలిపారు. ఈ మధ్య కాలంలో చెన్నకేశవ మండలం మహిళా సమాఖ్యకి అసిస్టెంట్ ప్రాజెక్టుగా మేనేజర్‌గా )ఏపీయం)గా బాధ్యతలు స్వీకరించిన దగ్గర్నుందచి నానా విధమైనటువంటి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వారు అన్నారు. అకౌంటెంట్ యొక్క బాధ్యత మండల సమైఖ్యలో అకౌంట్స్ విషయంలో సక్రమమైన పద్దతులు నిర్వహించటం గ్రామ సమైఖ్యల నుంచి మండల సమైఖ్యలకు ఎంత మేర సిఐఎఫ్ నిధులు ఎంత వరకు రికవరీ అయ్యిందో వాటి వివరాలు అదే విధంగా సెర్పు డీఆర్డీఏ ద్వారా మండల సమాఖ్యకు ఎన్ని నిధులను మంజూరు చేశారో... వాటిని ఏఏ గ్రామ సమైఖ్యలకు ఎంతెంత ఇచ్చినారో వాటి అన్నింటిని రికార్డులలో పొందుపరిచి లెక్కలు వేసి మండల సమైఖ్యలో చర్చించాలని, వీటికి తోడు మండల సమైఖ్య నుంచి జరిగే ప్రతి మీటింగ్ నిర్వహణ దగ్గరుండి చూసుకోవాలని, ఇలా చేసుకుంటే పోతున్నటువంటి నన్ను చిత్రహింసలకు గురి చేస్తున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి సెర్ప్ నిబంధనలు ప్రకారం అకౌంటెంట్‌ను తీసేయాలంటే మండల సమైఖ్య సమావేశానికి హాజరైనటువంటి మెజార్టీ ఆర్‌జిబి సభ్యులు సమక్షంలో అకౌంటెంట్ పనితీరు ఆమె అవినీతి, అక్రమాలకు పాల్పడితే అట్టి వారిపై తీర్మానం చేసి తొలగించాలని, తప్ప ఎవ్వరికి కూడా తీసేయటానికి అర్హత లేదు. ఇలాంటి నిబంధనలకు విరుద్దంగా మాట మాటకి ఏపీఎం నిన్ను తీసేయాలంటూ... తేసేసామంటూ మార్చి నెల నుంచి నేటి వరకు జీతం ఇవ్వకుండా ఆపేస్తున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ మండల సమైఖ్య వాళ్ళు ముందుకు వచ్చి జీతాలు చెక్కు రాస్తుంటే వారికి అడ్డుపడుతున్నాడని, అంతే కాకుండా వారిని నాపై ఉసిగొల్పి ఈమె అకౌంటెంట్గఆ పనిచేయడానికి వీల్లేదని ఈమెను తీసేయండని నాకు తెలియకుండానే తీర్మానాలు చేయించిన దుస్దితి నెలకుందని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. నిరుపేదనైనటువంటి నన్ను... నా జీతం మీదనే కుటుంబం పోషించుకునే పరిస్దితిలో గత 4నెలల నుంచి జీతం ఇవ్వకపోవడంతో కుటుంబ పోషణ భారం అయిపోతుందని, తద్వారా మనస్దాపనకు గురవుతున్నామన్నారు. దీనిపై గత కొన్ని రోజుల క్రితం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన గాని కనీసం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నన్ను వేదింపులకు గురి చేస్తున్న ఏపీఎం తీరుపై చర్యలు తీసుకొని నాకు జీతం ఇప్పించి నా కుటుంబంని ఆదుకోవాలని నా ఉద్యోగానికి రక్షణ కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

**– అలాంటిది ఏమి లేదు : ఏపీఎం**

4నెలల నుంచి అకౌంటెంట్‌గా పని చేస్తున్నా గాని జీతం ఇవ్వటం లేదని, ఉద్యోగం నుంచి తీసివేశామని, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని విషయంపై ఏపీఎం తిరుమలరావును వార్త వివరణ కొరగా.... అలాంటిది ఏమి లేదని, జీతాలు ఇచ్చేది నేను కాదని... మండల సమాఖ్య వాళ్ళని నాకు ఎటువంటి సంబందం లేదని జీతాలు ఇవ్వడానికి మండల సమాఖ్య సభ్యులు సిద్దంగా ఉన్నారని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ న్యాయవాదిగా అయితం రవీందర్

**ఖమ్మం లీగల్, జులై 23, ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లా కోర్టుకు ప్రభుత్వ న్యాయవాదిగా ఖమ్మం పట్టణంకు చెందిన సీని యర్ న్యాయవాది అయితం రవీందర్‌ను నియ మిస్తూ మంగళవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితం రవీందర్ ఖమ్మం పట్టణం లోని ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కాలేజిలో డిగ్రీ పూర్తి చేసి, 1990లో విజయవాడ సిద్దార్ద లా కాలే జిలో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. అదే సంవత్సర ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకొని ఖమ్మంలో సీని యర్ న్యాయవాదులు మూమునూరి మురళిధరరావు, దండా సుధా కరరా వుల వద్ద జూనియర్ న్యాయవాదిగా పనిచేశారు. తర్వాత స్వతం త్రంగా న్యా య వాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. ప్రభుత్వ న్యాయవాదిగా అయితం రవీం దర్ నియామకం పట్ల పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

## కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్

**రాష్ట్ర విభజన హామీల ఊసేలేదు**
**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**కార్పొరేషన్, జులై 23, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో కేంద్ర ఆర్దికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని ఈ బడ్జెట్ వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలకు వ్యతిరేకమైన బడ్జెట్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. బడ్జెట్‌లో కార్పొరేట్ శక్తులను, విదేశి పెట్టుబడిదారులను సంతృప్తి పర్చడం తప్ప దేశంలో ఉన్న ప్రజల కష్టాలను తీర్చే బడ్జెట్ కాదన్నారు. మొత్తం మీద ఈ



బడ్జెట్ సంపన్నులను మరింత సంపన్నులను చేయడం,పేదలను పేదరికం చేయడం లక్ష్యంగా ఉందన్నారు. భారతదేశంలోని అత్యంత సంపన్నులపై సంపద లేదా వారసత్వ పన్ను ప్రతిపాదనను పరిగణలోకి తీసుకోవడానికి ప్రజలపై పరోక్ష పన్ను భారంపై ఎలాంటి ఉపశమనాన్ని పొందేందుకు నిరాక రించిందన్నారు. ప్రజలు ఆర్దిక వ్యవస్థ యొక్క ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడంలో బడ్జెట్ విఫలమైందని అన్నారు. ఒక వైపున జనాభా పెరుగుతుండగా ఆహార ధాన్యాల ఉత్పత్తి పడిపోవడంతో దిగుమతులు పెరుగుతున్నాయన్నారు. అలాగే 20లక్షల కోట్ల విదేశిమారక ద్రవ్యాన్ని ఏటా కోల్పోతున్నామని, నిరుద్యోగం విపరీతంగా పెరిగిందన్నారు. గ్రా మీణ ఉపాధిహామీ దెబ్బతింటుందన్నారు. ద్రవ్యోల్బణం పెరిగి నిత్యా వసరరాల ధరలు విపరీతంగా పెరిగాయని దీనిపై ఎటువంటి కార్యచరణ బడ్జెట్ లేదని తెలిపారు. బడ్జెట్‌లో కార్పొరేట్ విధానాలను అమలు చేస్తున్నారని, తెలుగు రాష్ట్రాల విభజన హామీల అమలు జరపడానికి కేంద్ర బడ్జెట్‌లో ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి హామీ ఇచ్చిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఊసేలేదన్నారు. కేటాయింపులు కూడా వీటికి చేయలేదన్నారు. గిరిజన యూనివర్శిటి ములుగులో ఏర్పాటు చేసినప్పటికి అందుకు తగిన నిధులు కేటాయించలేదని తెలిపారు. పాలమూరు ఎత్తిపోతలను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించలేదని, మూసీ ప్రక్షాళన గురించి రాష్ట్ర ప్రభుత్వం మొర పెట్టుకున్నా స్పందించలేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్యాస్ సబ్సిడి, జల్‌జీవన్ మిషన్ క్రింద తెలంగాణకు 16,100 కోట్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినప్పటికి ఈ బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు లేవన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేంద్రం మొండి చెయ్యి చూపిందని నున్నా తెలిపారు.

## చంద్రశేఖర్ అజాద్, బాలగంగాధర్ తిలక్‌లకు నివాళి

**ఖమ్మం విద్యావిభాగం, జులై 23, ప్రభాతవార్త:** చంద్రశేఖర్ అజాద్, బాలగంగాధర్ తిలక్‌ల జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో వారిద్దరికి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ అజాద్, బాలగంగాధర్ తిలక్‌ల చిత్రపటాలకు పాఠశాల ప్రిన్సిపల్ పి.రాజేంద్రప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి వీరుల త్యాగం ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్దించిందని అందులో చంద్రశేఖర్ అజాద్ యొక్క పోరాటం బాలగంగాధర్ తిలక్ సత్యాగ్రహం వీటిని విద్యార్దులు స్పూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, శ్రీదేవి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చెయ్యి

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్**

**ఖమ్మం, ప్రబాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**
కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఏడవసారి పార్లమెంట్‌లో మంగళవారం కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ గురించి జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఈ బడ్జెట్ మేడిపండు చందంగా ఉందని తెలంగాణకు మొండిచెయ్యి చూపించారన్నారు. తెలంగాణలో గిరిజన యూనివర్శిటి బయ్యారం ఉక్కు కర్మాగారం గురించి ఊసేలేని బడ్జెట్ అన్నారు. ఖాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, రోడ్లు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా, హాండ్లూమ్ పార్క్, కొత్త రైల్వే ట్రాక్స్ ఇతర అంశాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా మొండి చెయ్యి చూపించారన్నారు. ఈ బడ్జెట్ కొన్ని రాష్ట్రాలకే ఎక్కువ నిధులు కేటాయించి స్వామి భక్తిని ప్రదర్శించిదన్నారు. 1.48కోట్లు విద్య నైపుణ్య అభివృద్ధికి ఏ మూలకు సరిపోవని గ్రామీణ అభివృద్ధికి కేటాయించిన నిధులు చూస్తే 2.66లక్షల కోట్లు దేశ వ్యాప్తంగా చూసినప్పుడు కేటాయింపులు తక్కువగా ఉన్నాయన్నారు. గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఇప్పుడు మరలా గ్రామీణ ప్రాంత పేదలకు మూడుకోట్ల ఇల్లు కట్టిస్తామని చెప్పడం మోసపూరితమైందన్నారు. వచ్చే సంవత్సరంలో ప్రకృతి వ్యవసాయం కోటి మందితో చేపడతామని చెప్పడం వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు చూస్తే 1.52లక్షల కోట్లు మాత్రమే ఇది రైతాంగాన్ని మభ్యపెట్టే కార్యక్రమం అన్నారు. కోట్ల మంది విద్యార్థులు చదువుకుంటుంటే సంవత్సరానికి ఒక లక్ష మందికి విద్యారుణం ఇస్తామని చెప్పడం విద్యార్థులను మోసం చేయడమేనన్నారు. విద్యారంగానికి కేటాయించిన నిధులు అరకొర అని, గతంలో ఇస్తామన్నా రెండు కోట్ల ఉద్యోగాలు మాటను మరిచి కొత్త వాగ్దానాలు చేస్తున్నారన్నారు. 500 పెద్ద కంపెనీలు పెట్టి కోటి మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పటం పెద్ద అబద్ధం ప్రజా సంక్షేమానికి ఖర్చు పెట్టాల్సినటువంటి నిధులు ప్రజల సామాజిక ఆర్థిక అసమానతలు పోగొట్టడానికి బదులు ఒరిస్సా రాష్ట్రంలో ఉన్న దేవాలయాలన్నీ అభివృద్ధి చేస్తామని చెప్పటం రాజకీయం తప్ప మరొకటి కాదన్నారు. 8నెలల కోసం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ కార్పొరేట్ వర్గాలకు మేలు చేసేదిగా ఉందన్నారు. అప్పులు వసూలు చేయటానికి ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అప్పులు రద్దు చేసేది వీరే బడా బడా పెద్దలకి రాయితీలిచ్చి ఆదుకునేది వీరేనన్నారు. ప్రజలను నమ్మించడానికి ఇటువంటి ట్రిక్స్ అన్నారు. అదే విధంగా 12 ఇండస్ట్రియల్ పార్కులు పెడతామని చెప్పారు ఎక్కడో చెప్పలేదన్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకనుగుణంగా కేటాయిం పులు లేవన్నారు. కొన్ని పంటలకే మద్దతు ధర ప్రకటించారన్నారు. మిగతా వాటిని విస్మరించారన్నారు. తెలంగాణకు విభజన చట్టంలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదని, తెలంగాణ ఎడల వారికున్న వైఖరిని తెలియజేసిందన్నారు.





ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్

## తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జిగా రడం సురేష్‌గౌడ్ నియామకం

**కార్పొరేషన్, జులై 23, ప్రభాతవార్త:**



రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి పది జిల్లాల ఇంచార్జిలను ఫౌండర్ చైర్మన్ డా.పిడమర్తి రవి మంగళవారం ప్రకటించారు. తెలంగాణ ఉద్యమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జిగా రడం సురేష్‌గౌడ్‌ను నియమించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జిగా నియమితులైన రడం సురేష్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో చెప్పిన విధంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం సాధన కోసం ఈ సంఘం ఏర్పాటు అయిందన్నారు. ఉమ్మడి జిల్లా ఇంచార్జిగా నాపై నమ్మకంతో నన్ను నియమించినందుకు పిడమర్తి రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులను అందరిని ఏకం చేసి వారి సంక్షేమం కోసం కలిసి పనిచేస్తామన్నారు. గత దశాబ్దకాలంగా ప్రభుత్వం ద్వారా ఎటువంటి సహాయం, సహకారాలు లేక పథకాలు అందక తెలంగాణ ఉద్యమకారులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక నుంచి తెలంగాణ ఉద్యమకారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా తెలంగాణ ఉద్యమకారుల సంఘం అండగా ఉంటుందన్నారు. త్వరలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల మండలాల కమిటీల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

**కేంద్ర బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేసిన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ**

**ఖమ్మం,జులై 23, ప్రభాతవార్త:**



కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన రూ.48.21లక్షల కోట్ల బడ్జెట్ వికసిత్ భారత్ లక్ష్యంగా ఉందని బీజేపి పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్ ప్రజాభీష్టంగా ఉందన్నారు. నిరుద్యోగులు, రైతులు,గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేశారని తెలిపారు. కోటి మంది యువతకు ఉద్యోగ కల్పన దిశగా రూ.1.48లక్షల కోటులన కేటాయించిందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రధాన మంత్రి అన్న యోజన పథకం మరో ఐదేళ్ల కొనసాగిస్తూ వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.1.52లక్షల కోట్లను ప్రవేశపెట్టడం గర్వకారణమన్నారు. కొత్త పన్ను విధానంలో మార్పు తీసుకొస్తూ సామాన్య మధ్యతరగతి ప్రజలు బంగారాన్ని కొనుగోలు చేసుకునే విధంగా కేంద్రం ఊరట కల్పించిందన్నారు. క్యాన్సర్ ట్రీట్మెంట్‌లో ఉపయోగించే మూడు రకాల మందులకు కస్టమ్ డ్యూటీని మినహాయించడం హర్షనీయమన్నారు. 7వ సారి ఆర్థిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టి నిర్మల సీతారామన్ రికార్డ్ సృష్టించారని తెలిపారు. మహిళలు, బాలికల అభివృద్ధే లక్ష్యంగా పథకాల పెంపుకు 3లక్షల కోట్లు కేటాయించినట్లు గల్లా సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం కింద గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇండ్ల నిర్మాణంకు అదనంగా 3కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. కేంద్ర బడ్జెట్ 9 ప్రధాన రంగాలపై మొగ్గు చూపుతూ ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందన్నారు. కేంద్ర బడ్జెట్ ప్రజారంజకంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఖమ్మం నగర సమస్యలు పరిష్కరించాలి



**సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్**

**కార్పొరేషన్, జులై 23, ప్రభాతవార్త:**
ఖమ్మం నగర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజకు మంగళవారం విజ్ఞప్తి చేశారు. వాటిలో ముఖ్యమైనవి నగరంలో కుక్కల బెడద విపరీతంగా పెరిగిందని, రోడ్లపై విపరీతంగా తిరుగుతూ పాదచారులను సైకిల్, మోటర్ సైకిల్‌పై వెళ్లేవారిని వెంబడించి గాయపరుస్తున్నాయన్నారు అదే విధంగా చిన్నపిల్లలపై స్కూల్ వెళ్లే పిల్లలపై దాడి చేసి కరుస్తున్నాయని కుక్కలబెడదను నివారించాలని, నగరంలో అనేక రోడ్లు దెబ్బతిన్నాయని గుంటలు ఏర్పడి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని వెంటనే వీటి మరమ్మతులు చేయాలని ఖమ్మం నగర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకదృష్టి పెట్టి అధిక నిధులు కేటాయించి సుందరమైన నగరంగా తీర్చిదిద్దాలని పారిశుద్యాన్ని పరిరక్షించాలని కోరారు. వర్షాకాలం కారణంగా దోమకాటుతో విషజ్వరాలు డెంగ్యూ, మలేరియా వచ్చే ప్రమాదం ఉందని దోమల నివారణకు చేతులు చేపట్టాలని డ్రైన్లు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. మోమోరాండం ఇచ్చిన వారిలో సిపియంపార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు వై.విక్రమ్, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు, ఖానాపురంహవేలి కార్యదర్శి దొంగల తిరుపతిరావు, మండల నాయకులు ఎస్‌కెవి ఏ మీరా టూటౌన్ కార్యదర్శి బోడబట్ల సుదర్శన్, 3టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త నేర చట్టాలను వెంటనే సవరించాలి

**కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కి వినతి**

**ఖమ్మం లీగల్, జులై 23, ప్రభాతవార్త:**
కొత్త నేర చట్టాల్లో కొన్ని సెక్షన్‌లలో స్వల్ప సవరణలు చేయాల్సిన ఆవశ్యకత ఉందని దిలీప్ తాళ్లూరి ఖమ్మంబార్ ఆసోసియేషన్ ప్రెసిడెంట్ నేరళ్ల శ్రీనివాస్‌రావు కేంద్ర హోంసహాయక శాఖ మంత్రికి మంగళవారం వివరించారు. నేర చట్టాలతో పాటు సెంట్రల్ నోటరి పబ్లిక్ అపాయింట్మెంట్స్, అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్లుని కూడా ప్రవేశపెట్టాలని వినతిపత్రం ద్వారా విన్నవించారు.

## ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**మాల మహానాడు జాతీయ నాయకుడు గుంతేటి వీరభద్రయ్య**

**కార్పొరేషన్, జులై 23, ప్రభాతవార్త:**



నగరంలో ప్రజా సమస్యలను అధికారులు దృష్టి సారించి తక్షణమే పరిష్కరించాలని మాల మహానాడు జాతీయ నాయకుడు గుంతేటి వీరభద్రయ్య, పల్లా రాజశేఖర్ ఆదేశాల మేరకు నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య కోరారు. నగరంలో టేకులపల్లి, కెసిఆర్ డబుల్‌బెడ్‌రూమ్స్ దగ్గర సుమారు 52 బ్లాక్ ఉన్నాయని వాటిలో సుమారు 1200 కుటుంబాలు నివశిస్తున్నాయన్నారు. ఇటువంటి కుటుంబాలకు వయస్సు రిత్యా, అనివార్యకారణాల రిత్యా వివిధ కారణాలతో చనిపోతున్న వారికి దహనసంస్కారాలు చేసుకోవడానికి పరిసర ప్రాంతాల్లో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు, ఖమ్మంజిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ కరాటే వేణు, జమ్మి వీరబాబు, దాసరి శ్రీను, చింతమల్ల సుందర్‌రావు, కర్నెరాములు, కుమ్మరి వీరబాబు, కొట్టె నరేందర్, ఖమ్మం నగర యువజన నాయకుడు కొప్పుల ఉపేందర్ తదితరులు కాశిమల్ల భవాని తదితరులు పాల్గొన్నారు.




## మధ్యాహ్నం భోజనం వర్కర్ల వేతనం వెంటనే చెల్లించాలి

### సీఐటీయూ జిల్లా నాయకులు సాంబశివరావు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 23 :*



మధ్యాహ్నం భోజనం వర్కర్ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక శ్రామిక భవన్‌లో నిర్వహించిన సీఐటీయూ మండల మధ్యాహ్న భోజనం వర్కర్ల ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు రాగి మాల్ట్ అందజేస్తున్నారని వారి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. వంట బిల్లులు, జీతాలు సకాలంలో అందజేయకపోవడంతో అప్పులు చేసి వంట వండి విద్యార్థులు పెడుతున్నారని అన్నారు. పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో శైలజా, విజయ, సరిత పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉద్యోగులు

### ఘనంగా వీడ్కోలు తెలిపిన సహ ఉద్యోగులు

*పినపాక, జూలై 23, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయానికి సంబంధించిన జూనియర్ అసిస్టెంట్ సిహెచ్.గణపతిరావు బదిలీపై మణుగూరు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లగా ఇదే కార్యాలయంలో సుదీర్ఘ కాలం ఆఫీసు సబార్డినేట్‌గా విధులు నిర్వహించిన ఆదినారాయణ ఇల్లందు తహల్దార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. తమతో పాటు కొంతకాలం పని చేసిన ఉద్యోగులు బదిలీ అయిన సందర్భంగా తహసీల్దార్ తోట సూర్య నారాయణ ఆధ్వర్యంలో బదిలీ అయిన ఉద్యోగులకు కార్యాలయం సిబ్బందితో కలిసి మంగళవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. బదిలీ అయిన ప్రదేశంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించి మంచిపేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు బాలకృష్ణ, వీరభద్రం, సీనియర్ అసిస్టెంట్ రమేష్, మండల సర్వేయర్ కొత్తపల్లి నరేష్, జూనియర్ అసిస్టెంట్‌లు నక్క రోశయ్య, సురేష్, కార్యాలయం సిబ్బంది భాస్కర్, రవి, రమణ పాల్గొన్నారు.

## కపిల్ చిట్ ఫండ్ కలెక్షన్ ఏజెంట్‌పై కేసు నమోదు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 23 :*

మణుగూరు బ్రాంచి కపిల్ చిట్‌ఫండ్‌లో పని చేస్తున్న కలెక్షన్ ఏజెంట్ అవినాష్‌కు కస్టమర్ కట్టిన డబ్బులను సొంతగా వాడుకున్నారని కంపెనీ మేనేజర్ ఫిర్యాదు మేరకు అతడిపై కేసు నమోదు చేసినట్లు మణుగూరు సీఐ సతీష్‌కుమార్ తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులకు వివరాలు తెలిపారు. ఇటీవల కస్టమర్స్ మళ్లీ డబ్బులు కట్టాలని చిట్‌ఫండ్ మేనేజర్ వత్తిడి చేయగా వారు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు, ఈ విషయంపై మేనేజర్‌ను విచారించి చిట్‌ఫండ్‌పై అధికారులను సంప్రదించి ఇక నుండి కస్టమర్‌కు ఎటువంటి ఇబ్బంది కలిగించమని, ఎటువంటి అమౌంట్ కస్టమర్‌ను అడగవద్దని వారు కూడా అందుకు అంగీకరించాని తెలిపారు. ఎవరైనా కస్టమర్స్ కపిల్ చిట్‌ఫండ్ కలెక్షన్ బాయ్‌కు అమౌంట్ చెల్లించి ఉంటే వెంటనే మేనేజర్‌ను సంప్రదించి అందుకు సంబంధించిన రసీదులు పొందాలని తెలిపారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### తహసీల్దార్ సూర్య నారాయణ

*పినపాక, జూలై 23, ప్రభాతవార్త*



గోదావరి వరద క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో వరద ముంపు గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ తోట సూర్యనారాయణ సూచించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గల ఎంపిడిఓ కార్యాలయంలో తహసీల్దార్ తోట సూర్య నారాయణ అధ్యక్షతన అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ గోదావరి వరద క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో స్థానిక అధికారులు అప్రమత్తంగా ఉంటూ గోదావరి ముంపు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. అదేవిధంగా వారికి నిత్యావసర వస్తువులు, భోజన వసతి, మంచినీటి సదుపాయం, విద్యుత్ సౌకర్యం ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. గోదావరి 50 అడుగులు దాటి ప్రవహిస్తున్నందున వరద ప్రభావిత ప్రాంతాల్లో స్థానికంగా విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు అధికారులతో ఎప్పటికపుడు అందుబాటులో ఉంటూ ముంపు ప్రాంతాలలో ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించే కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా వైద్య సిబ్బందితో శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామకృష్ణ, ఇరిగేషన్ డిఇ రమేష్ బాబు, విద్యుత్ శాఖ ఏఈ కావ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ విజయకృష్ణ, ఎంఈఓ వీరస్వామి, ఎంపిఓ ప్రభుత్వ వైద్యాధికారిణి దుర్గా భవాని, శృతి, పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 23 :*



ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిల్వలు ఉంటే మలేరియా, డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. ఆయన మంగళవారం మండలంలో పర్యటించి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి సమీపంలో పగిలిపోయిన కుండలు, కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ వస్తువులు, సీసాలు, టైర్లలో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున్న సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎంపీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కాంట్రాక్టు వర్కర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునిల్‌కు వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 23 :*



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్టు వర్కర్లకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ సామాజిక కార్యకర్త కర్నే బాబురావు ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునిల్‌కు వినతి పత్రం అందజేశారు. కాంట్రాక్టు వర్కర్లు మణి, రమణ, రాణి, ప్రమీల, అన్నపూర్ణ, నాగమణి, హరిబాబు, ముత్తయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి వర్కర్లను నియమించరాదు

### ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో పీకే ఓసీ ప్రాజెక్టు ఇంజనీర్‌కు వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 23 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీలో భారీ యంత్రాల మడ్‌క్లీనింగ్ కాంట్రక్టు పనుల్లో పరిమితికి మించి వర్కర్లను నియమించరాదని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం ప్రాజెక్టు ఇంజనీర్ జె.వీరభద్రుడుని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్‌డీ నాసర్‌పాషా, కాంట్రాక్టు కార్మికులు నివాస్, ప్రవీన్, దాసు, పెదరాజు, ఉప్పలయ్య, ప్రదీప్, చినరాజు, హిజ్రాయిల్, శ్రీను, విజయ్, సారయ్య, శ్రీకాంత్, జనార్ధన్, వెంకన్న, నరేష్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాయల చంద్రశేఖర్ మరణం విప్లవోద్యమానికి తీరని లోటు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 23 :*



రైతాంగ ఉద్యమ అభివృద్ధి కోసం తన తుది శ్వాస వరకు పని చేసిన కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ మరణం విప్లవోద్యమానికి తీరని లోటు అని ఆయన ఆశయ సాధన కోసం పోరాడాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంతోపాటు మణుగూరు ఏరియా బాంబే కాలనీ సివిల్ ఆఫీసు వద్ద కామ్రేడ్ చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పి.సంజీవరెడ్డి, ఆర్.ప్రసాద్, కె.రామకృష్ణ, కె.బుచ్చిరాములు, వంశీ, జంపయ్య, వేణు, చారి, సతీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి ముంపు ప్రాంతాలలో పర్యటించిన ఎంపీపీ

*అశ్వాపురం,జులై23,ప్రభాతవార్త.*

భద్రాచలం వద్ద గోదావరి వరద ప్రవాహం పెరిగి రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసినందున మండలంలోని గోదావరి వరద ముంపు ప్రాంతాలైన అమ్మగారిపల్లి కుమ్మరిగూడెం పాములపల్లి బట్టీలగుంపు నెల్లిపాకబంజర గ్రామాలలో మంగళవారం ఎంపీపీ ముత్తినేని సుజాత పర్యటించారు. ఈ సందర్భంగా ముంపు ప్రాంతాల ప్రజలతో ఎంపీపీ మాట్లాడుతూ గోదావరి వరదలు పెరిగే అవకాశం వున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఏ క్షణానైనా పునరావాస కేంద్రాలకు వెళ్ళేందుకు సిద్దంగా వుండాలని ముందస్తు చర్యలలో భాగంగా పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కే ఖదీర్ ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు కమటం నరేష్ అమ్మగారిపల్లి మాజీ ఉపసర్పంచ్ నేలపట్ల సుధాకర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎస్‌కే అఫ్జల్ బిక్కసాని సత్యనారాయణ వలబోజు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాలకు ఆమోదయోగ్యం

*అశ్వాపురం,జులై23,ప్రభాతవార్త.*

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మాలా సీతారామన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నివర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా వుందని బీజేపీ రాష్ట్ర నాయకులు ముస్కు శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వికసిత్ భారత్ దిశగా బడ్జెట్ ప్రణాళికలు రూపొందించారని పేదరికం యువత మహిళ అన్నదాతలకు ప్రాధాన్యత కల్పించారని వ్యవసాయం ఉద్యోగం నైపుణ్యం సామాజిక న్యాయంకు పెద్దపీట వేశారని తెలిపారు. నిర్మలా సీతారామన్ ఏడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టి చరిత్ర సృష్టించారని అన్నారు.

## దేశాభివృద్ధికి బాటలు వేసేవిధంగా కేంద్ర బడ్జెట్

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశాభివృ ద్ధికి బాటలు వేసే విధంగా ఉందని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు రాంచందర్‌నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ దేశంలో ఆర్థికంగా, అభివృద్ధిలో వెనుకబాటుగా ఉన్న రాష్ట్రల భరోసా కల్పించేలా బడ్జెట్ ఉందన్నారు. వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో వ్యవసాయ రంగానికి, రైతులకు పెద్దపీఠ వేసిందన్నారు. పక్కా ప్రణాళికలతో గ్రామీణాభివృద్దే లక్ష్యంగా బడ్జెట్‌న కేటాయించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. నిరుద్యోగులకు భరోసా కల్పించడమే కాకుండా విభజన హామీని సైతం నెరవేర్చే విధంగా ఉందన్నారు.

## ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు సరఫరా చేయాలి



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 23 :

మణుగూరు మండలంలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్ల సరఫరా చేయాలని కోరుతూ సామాజిక కార్యకర్త కర్నే రవి ఆధ్వర్యంలో మంగళవారం మిషన్ భగీరథ డివిజన్ ఇంజనీర్‌కు వినతి పత్రం అందజేశారు. మండలంలోని తోగ్గూడెం, గుట్టమల్లారం, ముత్యాలమ్మనగర్, లంకమల్లారం, కట్టుమల్లారం, సమితిసింగారం గ్రామాలతోపాటు ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లల్లో మహిళలు తాగునీటి కోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని మిషన్ భగీరథ పైపు లైన్ ఏర్పాటు చేసి నీళ్ల సరఫరా చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సాగర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లాభాల వాటా 35 శాతం ప్రకటించాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 23 :



సింగరేణి సంస్థ యాజమాన్యం 2023-24 సంవత్సరంలో సాధించిన లాభాల్లో 35 శాతం వాటా కార్మికులకు చెల్లించాలని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన మంగళవారం పీవీ కాలనీ ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి ప్రతి సంవత్సరం వచ్చే లాభాల వాటా కోసం కార్మికులు ఎదురు చూస్తున్నారని యాజమాన్యం వెంటనే వాస్తవ లాభాలు ప్రకటించి వాటాను కార్మికులకు అందించాలన్నారు. ముందు కంపెనీ లాభాలు ప్రకటిస్తే ఆతర్వాత లాభాల వాటా 35 శాతం కార్మికుల కోసం ముఖ్యమంత్రి ద్వారా ప్రకటన వెలువడే అవకాశం ఉంటుందని ఖచ్చితంగా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ 35 శాతం లాభాల వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## రహదారిని ముంచెత్తిన గోదావరి వరద -భద్రాచలం క్రాస్ రోడ్డు మీదుగా బస్సులు మళ్ళింపు

అశ్వాపురం,జులై23,ప్రభాతవార్త.

భద్రాచలం వద్ద గోదావరి వరద పెరిగి రెండోప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో మండలంంలోని గోదావరి పరీవాహక లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. రామచంద్రాపురం స్టేజీ సమీపంలోవున్న కడియాలబుడ్డి వాగు ద్వారా వరద రహదారిని ముంచెత్తడంతో మొండికుంట నుండి నెల్లిపాకబంజర మీదుగా భద్రాచలం వెళ్ళే బస్సులను మొండికుంట నుండి భద్రాచలం క్రాస్‌రోడ్డు మీదుగా దారి మళ్ళించారు.తహశీల్దార్ బి స్వర్ణ సీఐ జి అశోక్‌రెడ్డి నేతృత్వంలో రెవెన్యూ అధికారులు పోలీసులు ఎప్పటికప్పుడు ముంపు ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

## పాఠశాలలకు సిపి విత్తన కంపెనీ బల్లల వితరణ



గుండాల, ప్రభాతవార్త:

గుండాల మండలంలోని జగ్గాయగూడెం పాఠశాలలకు సిపి విత్తన కంపెనీ ఆధ్వర్యంలో బల్లలను వితరణగా అందజేశారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థులకు బల్లలతోపాటు, కుర్చీలు, కంపాక్స్‌లు, వాటర్ ఫిల్టర్, కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ గ్రీన్‌ఫీల్డ్ గుండాల మండల అధ్యక్షుడు మానీల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపి మొక్కజొన్న విత్తన కంపెనీ విద్యార్థులకు బల్లలతో పాటుగా వివిధ వస్తువులను అందజేయడం వారి ఉదారస్వభావానికి నిదర్శనమన్నారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు చదువుల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆ దిశగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యతోనే భవిష్యత్తు ఉందని తల్లిదండ్రుల ఆశయాలను సాధించేలా పాఠశాలల్లో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని మంచి మార్కులను సాధించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను గుర్తించి విద్యార్థులను విద్యలో ప్రోత్సహించే విధంగా సిపి విత్తన కంపెనీ వారు ముందుకు రావడం హర్షణీయమన్నారు. వ్యవసాయ ఆధారిత కుటుంబాల పిల్లలందరూ ఉన్నత చదువులు చదివి గుండాల ఏజెన్సీ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకుని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపి సీడ్స్ స్టేట్ ఇంఛార్జీ రాజశేఖర్, గుండాల జడ్పిటీసీ వాగబోయిన రామక్క, పుల్ల ఖండం ఉపేందర్‌రావు, అనుముల వెంకటేశ్వర్‌జావు, మానాల ప్రణీత్, మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య, మోహన్‌రావు, ఊకే బాబు, పొంబోయిన ముత్తయ్య, సుధాకర్, వాగబోయిన కౌసల్య పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థ నిర్వీర్యం కాకుండా ప్రభుత్వం చొరవచూపాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



గత ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఏజెన్సీ ప్రాంత విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాందావత్ రమేశ్‌బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. గడిచిన పది సంవత్సరాలు అధికారంలో ఉన్న తెరాస ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలను కేంద్రం నుంచి సాధించిలేకపోయిందని అన్నారు. రాష్ట్ర విభజన బిల్లులో రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు నవోదయ పాఠశాల, ఐఐటి, ఐఐఎం విద్యాసంస్థలను కేంద్రం మంజూరు చేయాల్సి ఉందని కాంగ్రెస్ ప్రభుత్వమైనా సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. భవిష్యత్ సమాజాన్ని దిశానిర్దేకం చేసేది విద్యార్థులేనని విద్యార్థుల చదువుకై ప్రభుత్వం చొరవచూపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలను కల్పించాలని మూత్రశాలలు లేక అనేక పాఠశాలలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పాఠశాలల్లో నెలకొని ఉన్న సమస్యలపై క్షేత్రస్థాయిలో నివేధికలను తీసుకుని సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

## ఘనంగా బీఎంఎస్ ఆవిర్భావ వేడుకలు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

సింగరేణి ఇల్లెందు ఏరియా బీఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో బీఎంఎస్ 70వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం జేకే కాలనీలోని సంఘం కార్యాలయంలో బీఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు నాయని సైదులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో బీఎంఎస్ కార్మికుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని అన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. బీఎంఎస్ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని కార్మికులకు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పి.లీలకృష్ణ, సెంట్రల్ కార్యదర్శి ఆరుట్ల మాధవరెడ్డి, జాయింట్ సెక్రటరీ వై.నాగేశ్వర్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.రాజశేఖర్, కోశాధికారి సిహెచ్.శశికుమార్, కార్యవర్గ సభ్యుడు ఎల్.రాంబాబు, బి.రాము, పరంజ్యోతి. పి.రాము పాల్గొన్నారు.




### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కార్మికుల వెల్ఫేర్‌బోర్డు క్లైములను చెల్లించాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

కార్మికులు కార్మిక శాఖ నుంచి ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటీయూ ప్రాంతీయ కమిటీ నాయకులు సహాయ కార్మిక శాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. మంగళవారం స్థానిక కార్మిక శాఖ కార్యాలయంలో కార్మికులు ఎదుర్కొంటున్న కార్మికుల వెల్ఫేర్‌బోర్డు క్లైముల చెల్లింపులు జరగడం లేదన్నారు. కొత్తకార్డుల రెన్యూవల్‌కై ఆన్‌లైన్ సమస్యలు, తంబింగ్ విధానంలో సైతం ఆన్‌లైన్ సాంకేతిక ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. వివిధ రకాల దుఖాణాలలో పనిచేస్తున్న కార్మికుల 8గంటల పనివేళలు అమలు కావడం లేదని పేర్కొన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డులు, పీఫ్, ఈఎస్ఐ, ఇన్యూరెన్స్ సౌకర్యాలు కల్పించడం లేదని తెలిపారు. పెట్రోల్ బంక్‌లు, గ్యాస్ గోడౌన్‌లు, సినిమాహాళ్లలో పనిచేస్తున్న కార్మికులు, గుమస్తాలు కార్మిక శాఖ నిబంధనలను పాటించడం లేదని వారికి కల్పించాల్సిన సౌకర్యాలను కల్పించేలా వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సహాయ కార్మిక శాఖ అధికారికి నాయకులు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ జిల్లా నాయకులు అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ, కామ నాగరాజు, బాబు, బద్రు, సత్యనారాయణకోరి, కూరపాటి వెంకన్న, మహమూద్ పాల్గొన్నారు.

## ఒప్పంద కార్మికులకు సియంపీఎఫ్ వివరాలు అందజేత



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

సింగరేణి ఇల్లెందు ఏరియాలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులకు సీయంపీఎఫ్ పాసుపుస్తకాలను ఏరియా జీఎం జాన్.ఆనంద్ అందజేశారు. మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో కార్మికులందరికీ పుస్తకాలను అందజేసి మాట్లాడుతూ ఏరియాలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులకు సంబందించిన 2022 సియంపీఎఫ్ ఖాతాలో జమైన డబ్బులకు సంబందించిన వివరాలను తెలియజేశారు. కార్మికులందరూ సీఎంపీఎఫ్ కట్‌అయ్యే విధంగా చూసుకోవాలని అన్నారు. సీఎంపీఎఫ్ వల్ల కలిగే ప్రయోజనాలు ప్రతి ఉద్యోగి తెలుసుకోవాలని, ఖాతానందు ఉన్న మొత్తంను తెలుసుకునే విధంగా కొత్తవిధానాన్ని అవలంభిస్తామన్నారు. కార్మికులందరూ హెచ్‌డీఎఫ్‌సీ, స్టేట్ బ్యాంకు ఖాతా ద్వారా కల్పిస్తున్న ప్రమాద భీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ మోహన్‌రావు, డీజీఎం సివిల్ రవికుమార్, పర్యావరణ అధికారి ధనుంజయ్‌రెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, యూనియన్ నాయకులు లచ్చిరాం, యాదగిరి పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజలని నివారశపర్చిన కేంద్ర బడ్జెట్

### - సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా

*కొత్తగూడెం, జూలై 23 - ప్రభాతవార్త:*



కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేసింది. ఇది కక్ష సాధింపు చర్యలేనని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ విభజన హామీల్లో భాగమైన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటును ఎప్పటి నుంచో తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని, వాటిని నిధులు ఇవ్వకుండా మొండిచేయి చూపారన్నారు. పోలవరం ప్రాజెక్టుపై మక్కువ చూపిన కేంద్రం తెలంగాణలోని పాలమూరు - రంగారెడ్డి ఇరిగేషన్‌కు ఎలాంటి నిధులివ్వకుండా అన్యాయం చేశారని అన్నారు. విద్యారంగానికి ఆరుశాతం నిధులు కేటాయించాలని విద్యారంగ నిపుణులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నా కేవలం 3.25 శాతం నిధులు మాత్రమే కేటాయింపు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు.

## బడ్జెట్ విషయంలో మళ్లీ వివక్ష చూపిన బీజేపీ

### - టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ

*కొత్తగూడెం, జూలై 23 - ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు ఎలాంటి ప్రత్యేక నిధులు ఇవ్వకుండా మొండి చేయి ఇవ్వడం బాధాకరమని టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ అన్నారు. తెలంగాణ నుంచి రెండు జాతీయ పార్టీలు బీజేపీ కాంగ్రెస్‌కు 16 మంది ఎంపీలను ఇచ్చేదే తప్పా అన్నారు. వారు తెలంగాణపై తమకున్న సవతి తల్లి ప్రేమను బడ్జెట్‌లో స్పష్టంగా చూపించారని, అదే ఇంటి పార్టీ అయిన బీఆర్ఎస్‌కు 16 సీట్లు ఇచ్చి ఉంటే బీహార్, ఏపీ లాగా నిధులు వచ్చి ఉండవని, ప్రాంతీయ పార్టీలే రాష్ట్ర బాగు కోసం పనిచేస్తాయనడానికి నిదర్శనమన్నారు. పారిశ్రామిక రంగానికి కేటాయింపులు శూన్యమని, ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని విమర్శించారు. ఈ డ్జెట్‌లో కార్పోరేట్ శక్తులకు విదేశీ పెటుట్బడి దారుల సంతృప్తి కరంగా తప్ప దేశంలో ఉన్న ప్రజల కష్టాలను తీర్చే బడ్జెట్ కాదన్నారు. సింగరేని మనుగడను కాపాడేందుకు తీసుకున్న చర్యలు శూన్యమన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఉన్న సమయంలో తెలంగాణకు బడ్జెట్‌లో కాస్త నిధులు దక్కాయని, వైద్య, విద్య రంగానికి నిధులు కేటాయింపుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు.

## కేంద్ర బడ్జెట్ అబద్ధారల పుట్ట

*కొత్తగూడెం అర్బన్, జూలై 23 - ప్రభాతవార్త:*



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సామాన్య ప్రజలకు మాటలు గొప్పగా చెప్పి కార్పోరేట్ కంపెనీలకు లాభాలు, నిధులు సమకూర్చే విధానాలను ప్రకటించారని ఈ బడ్జెట్ పచ్చి అబద్దాల పుట్ట అని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారీ ఆరోపించారు. గడిచిన రెండేళ్లలో ఆహార సరుకుల ధరలు పెరిగాయని, సామాన్య, మధ్యతరగతి ప్రజలు కొనుగోలు శక్తి గణనీయంగా పడిపోయిందని అన్నారు. బడ్జెట్‌లో కొనుగోలు శక్తి పెంచేందుకు ఎటువంటి నిర్దిష్ట చర్యలు ప్రకటించలేదు. గత పది సంవత్సరా పాలనలో ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉదోనయగాల కల్పన హామీ గురించి ఎలాంటి సమీక్ష లేకుండానే ఈ బడ్జెట్ ఏడాదికి 4కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పడం తప్ప మరొకటి కాదని యద్దేవచేశారు.

## విద్యార్థులకు బుక్స్ పంపిణీ

*వైరా,జులై23,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ లయన్ చింతోజు నాగేశ్వరరావు, సీత దంపతులు వైరాలోని రెండో వార్డులో ఉన్న ప్రాధమిక పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న కీర్తన నాలోనగ తరగతి చదువుతున్న శ్యామల ధార్మిక విద్యార్థినిలను దత్తత తీసుకున్నారు. అందులో భాగంగా మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పిల్లలకు బుక్స్ పెన్నులు అందించారు. 45 మంది పిల్లలకు స్నాక్స్‌ను అందించారు.

## ముంపు బాధితులకు సరుకులు పంపిణీ చేసిన మెచ్చా





*అశ్వారావుపేట రూరల్, జూలై 23 ప్రభాతవార్త:*

పెదవాగు ప్రాజెక్టు గండితో ముంపుకు గురైన బాధిత కుటుంబాలకు స్థానిక మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. గుమ్మడవల్లి ప్రాంతంలో పర్యటించిన ఆయన ముంపు వాసులతో పాటు ఇటీవల ప్రమాదానికి గురై గాయపడ్డ వారిని పరామర్శించిన మెచ్చా ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. అదే విధంగా కొత్తూరు గ్రామంలో విద్యుత్‌ఘాతానికి గురై మరణించిన చాపర్ల వేణు మురళి కుటుంబాన్ని మెచ్చా పరామర్శించి ఓదర్చారు. ఈ నేపథ్యంలో దాదాపు 61 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.1500ల విలువ చేసే నిత్యావసర సరుకులను మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి మెచ్చా పంపిణీ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నా కష్టంలో ఉన్న వారికి అండగా ఉంటానని, మీ సమస్యల పరిష్కారం కోసం పోరాడతానని, బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని మెచ్చా వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, సత్యవరపు సంపూర్ణ, వెంకన్నబాబు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆదేశాలు బేఖాతరు చేస్తున్న ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది



*చుంచుపల్లి, జూలై 23 - ప్రభాతవార్త:*

తెలగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వమాలక్ష్మీ పథకం, రైతుభరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, గృహజ్యోతి, చేయూత పథకం ఈ పథకాలను ప్రభుత్వం ఎంతో ప్రరతిష్టాత్మకంగా నిర్వహిస్తూ ప్రజాపాలనను ఎంతో గౌరవంగా సీఎం, డిప్యూటీ సీఎం ప్రజలకు మంచి పరిపాలన అందిస్తున్నారు. 200 యూనిట్ల కంటే తక్కువ వచ్చిన కరెంటన బిల్లులు కట్టాల్సిన అవసరం లేదని, అలా తక్కువ యూనిట్లు వచ్చిన వారు మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని చెప్పారు., దీంతో ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన కానీ సిబ్బంది అందుబాటులో లేరని, ఎవరు పట్టించుకోవడం లేదని మాదిగ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు అన్నారు. ఉదయం పది గంటలైనా సిబ్బంది రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## కేజీబీవీలో మౌలిక వసతులకు అంచనాలు సేకరణ

*చంద్రుగొండ, జూలై 23 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నెలకొన్న మౌలిక వసతులను గుర్తించి వాటిని సంబంధించిన అంచనాలను తయారు చేసి పంపించాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశించిన నేపధ్యంలో మంగళవారం పంచాయతీరాజ్ శాక ఏఈ తన్నీరు శ్రీనివాసరావు కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. రహదారి పూర్తిగా బురద మయంగా మారడంతో తహసీల్దార్ కార్యాలయం నుంచి కేజీబీవీ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి కొలతలు తీశారు. పాఠశాలలో వర్షపునీరు నిలవ ఉండకుండా గ్రౌండ్ లెవల్‌ఇంగ్ కోసం అంచనా వ్యయం తయారు చేశారు. కేజీబీవీలో ప్రహరీగోడపై రక్షణ చర్యలకు చేపట్టాల్సిన అంచనావ్యయాన్ని తయారు చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించి పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు అంచనా వ్యయాన్ని తయారు చేసి ఎమ్మెల్యేకు నివేదికలు అందించడం జరుగుతుందని ఏఈ వివరణ ఇచ్చారు.




### అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## మండలంలో చంద్రశేఖర్ సంతాప సభలు



*దమ్మపేట, జూలై 23 ప్రభాతవార్త:*

మండలంలోని పార్కెలగండి, గండుగులపల్లి, జమేదార్‌బంజర, కొత్తూరు గ్రామాలలో మాస్‌లైన్ జాతీయ నాయకులు, కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అయిన రాయల చంద్రశేఖర్ సంతాప సభలు నిర్వహించారు. రాయల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ మరణం విప్లవోద్యమానికి తీరని లోటని ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఆయన 50ఏళ్ళ విప్లవోద్యమంలో ప్రజల కోసం ఎనలేని త్యాగాలు చేశారని ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం కార్యకర్తలు, ప్రజలు పోరాడాలని అన్నారు. 1975లో ఎమర్జెన్సీ కాలంలో విప్లవోద్యమ నిర్మాణం కోసం రహస్య జీవితం గడిపి పార్టీ ఇచ్చిన పనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో దళంలో పనిచేస్తూ పోడుభూముల కోసం పోరాటాలు చేశారని అన్నారు. రాష్ట్ర స్థాయిలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో రైతాంగ ఉద్యమం కోసం కృషిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్సం ఉత్యాలరావు, కాక వెంకటేష్, వినోద్, చందు, పూనెం నర్సింహారావు, తాటి బాలాజీ, కురసం ఏసు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దీపికలకు రూ.26వేల వేతనం ఇవ్వాలి



*దమ్మపేట, జూలై 23 ప్రభాతవార్త:*

గ్రామ దీపికలకు రూ.26వేల వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. గ్రామ దీపికల సమస్యలపై మంగళవారం గండుగులపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ హామీ మేరకు విఓఎలకు వేతనాలు పెంచాలని, గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతీ గ్రామ సంఘానికి ల్యాప్‌టాప్ సౌకర్యంతో పాటు నెట్ అందుబాటులో ఉండుటట్లు సౌకర్యాలు కల్పించాలని, జీవో నెంబర్ 58ని సవరించాలని, పిఎఫ్ ఇఎస్ఇ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ దీపికలు ధనలక్ష్మి, శ్రీలత, అరుణ, వెంకటమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌ను పరిశీలించిన డీఎం

*చంద్రుగొండ, జూలై 23 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ ఆర్టీసీ బస్టాండ్‌ను కొత్తగూడెం డిపో మేనేజర్ దేవేంద్రగౌడ్ మంగళవారం సందర్శించారు. నూతనంగా డీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ఆయన చంద్రుగొండకు వచ్చారు. జిల్లాలోనే నూతనంగా విధులు చేపట్టిన సందర్భంగా బస్టాండ్ల ఆవరణలు పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే ఇల్లెందు, పాల్వంచ, చంద్రుగొండ బస్టాండ్‌లను పరిశీలించానని అన్నారు. త్వరలోనే బస్టాండ్ ఆవరణలోనే సీసీ రోడ్డును ఏర్పాటు చేయించి ప్రయాణీకులకు బస్టాండ్ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఎమ్మెల్యే ఆదినారాయణ గత కొద్ది రోజుల క్రితం బస్టాండ్‌లో మరమ్మతులు చేయించి బస్సులు బస్టాండ్‌లో వచ్చి వెళ్లే విధంగా చూడాలని తెలిపినట్లు గుర్తు చేశారు.

# ఉద్యానవనంలా మార్చిన ఆశ్రమ పాఠశాల ఆవరణ

## హెచ్ఎం నామ సిబ్బంది కృషికి ఎన్నో అవార్డులు-ఇతర పాఠశాలలకు ఆదర్శం

*కారేపల్లి, జూలై 23, ప్రభాతవార్త :*
విద్యార్ధులకు ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణం ఆస్వాదించాలనే క్రమంలో ప్రదానోపాధ్యాయులు నామా నాయక్ సిబ్బంది చేపట్టిన సంకల్ప బలంతో నేడు ఆశ్రమ పాఠశాల ఆవరణ ఉద్యానవనంలో తీర్చిదిద్దారు. విద్యార్ధులకు మౌలిక వసతులు కల్పించాలనే ఆశయంతో ప్రభుత్వం రూ. లక్షల వ్యయం చేస్తున్న క్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్ధులు సహకరిస్తే పరిసరాల వాతావరణం ఎలా





ఉంటుందో శాంతినగర్ ఆశ్రమ పాఠశాల ఆవరణను చూస్తే అర్ధమవుతుంది. విద్యార్ధులకు ఉత్తమ బోధన అందించడమే కాకుండా ఐటీడీఏ పరిధిలో పాఠశాలకు రోల్ మోడల్ తీర్చిదిద్దడంతో పాటు 100శాతం విద్యార్ధులు ఉత్తీర్ణత సాధించడం క్రీడలలో సైతం మంచి ప్రతిభా పాఠవాలు కనపరుస్తూ ఈ పాఠశాలలో చదివిన గిరిజన విద్యార్ధులు ఎంతో మందికి మార్గదర్శకులుగా నిలుస్తున్న వైనానికి నిదర్శనం. శాంతినగరం ఆశ్రమ పాఠశాల వివరాలలోకి వెళితే.... సింగరేణి మండలం ఉసిరికాయలపల్ల శాంతినగర్ ఆశ్రమ పాఠశాల అంచలంచెలుగా ఎదుగుతూ నేడు ఐటీడీఏ పాఠశాలల్లో ఉత్తమ స్ధానం పొందుతుందంటే ఈ పాఠశాల పర్యవేక్షణ బాద్యత చేపడుతున్న ప్రదానోపాధ్యాయులు నామ నాయక్ ఇబ్బంది పనితీరే నిదర్శనంగా చెప్పవచ్చు. పాఠశాల ప్రధానోపాధ్యాయునికి ఎన్నో మార్లు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో పాటు ఐఈడీఏ అధికారులు ప్రశంసలు చూరగొన్నారు. విద్యార్ధులకు మంచి వసతులు అందించడమే కాకుండా పరిసరాల వాతావరణం చదువుకు అనుకూలంగా ఉండే విధంగా మార్చిన ప్రయత్నాలు మంచి సత్ఫలితాలను ఇచ్చాయి. ఈ ఆశ్రమ పాఠశాలను టీడబ్ల్యుడి స్పెషల్ సెక్రటరీ శ్రీధర్, ఐటీడీఏ పీవోలుగా పని చేసిన పి గౌతమ్ సందర్శించి సంతృప్తి వ్యక్తంచేయడం విశేషం. పాఠశాల పచ్చదనం పరిశుభ్రతను కొనియాడారు. 2020వ సంవత్సరంలో ఈ



పాఠశాల విద్యార్ధులు ఎవ్వరు ఊహించని విధంగా రాష్ట్రస్ధాయి క్రీడలలో పాల్గొని రాష్ట్రస్ధాయిలో నెహ్రూ కప్పును కైవసం చేసుకున్న విషయం దిధితమే. ఉన్నత అధికారులు పాఠశాల సందర్శించినప్పుడు విద్యార్ధుల సౌకర్యం కోసం 2023వ సంవత్సరంలో రూ. లక్ష అరవై వేలు మంజూరు చేసి విద్యుత్ స్ధంబాలను ఏర్పాటు చేయడంతో పాఠశాల ఆదరణ పూర్తిగా వెలుగులు నింపుకున్నాయి. పాఠశాల ప్రదానోపాధ్యాయులు సిబ్బంది సహకారంతో ప్రదానంగా వేసవి కాలంలో విద్యార్ధులకు స్పోకేన్ ఇంగ్లీష్ సమ్మర్ క్యాంపైన్లు ఏర్పాటు చేయడంతో ఉన్నత చదువులకు ఉద్యోగ అవకాశాలకు ఎంతో ఉపయోగకరంగా మారుతుంది. ఇకపోతే పాఠశాల ప్రదానోపాధ్యాయుడిగా ప్రస్తుతం పనిచేస్తున్న నామ నాయక్కు సర్వీస్లో 15సార్లకు పైగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అధికారుల నుండి ప్రశంసలు రావడం విధుల నిర్వహణలో ఎంతటి బాధ్యతగా వ్యవహరిస్తున్నారనేది స్పష్టమవుతుంది. ఈ పాఠశాల విద్యార్ధులు మరెన్నో విజయాలు సాధించి గిరిజన పాఠశాలలకు ఆదర్శంగా మారుతారని ఆశిద్దామన్నారు

# .లంబాడీల ఐఖ్యవేదిక భద్రాద్రి జోనల్ ఇన్‌చార్జీగా బాలు నాయక్

*కారేపల్లి, జూలై 23,, ప్రభాతవార్త :*
లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర అద్యక్షుడు డా॥ రాజ్కుమార్ జాదవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త (చీఫ్ కో ఆర్డినేటర్) రమేష్ జాదవ్ గుగులోత్ జాతి వేదికలో భద్రాద్రి జోనల్ (మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం)ల ఇన్‌చార్జ్ బాధ్యతలు కారేపల్లి మండలానికి చెందిన బాలు నాయక్కు ఇస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. దాంతో భద్రాద్రి జోనల్ ఇన్‌చార్జ్ బాధ్యతల నియామక పత్రాన్ని రాష్ట్ర కో ఆర్డినేటర్ రమేష్ జాదవ్ మంగళవారం 3 జిల్లాల ఇన్‌చార్జ్ బాలునాయక్కు నియామక పత్రాన్ని అందజేశారు. గత 3 సంవత్సరాలుగా ఖమ్మం జిల్లా లైవ్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన బాలు నాయక్కు భద్రాద్రి జోనల్ ఇన్‌చార్జ్‌గా నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా లంబాడీల ఐక్యవేదిక భద్రాద్రి జోనల్ ఇన్‌చార్జ్ బాలు నాయక్ మాట్లాడుతూ.... నాపై నమ్మకంతో 3జిల్లాల బాధ్యతను అప్పగించిన



రాష్ట్ర కో ఆర్డినేటర్ రమేష్ జావ్, రాష్ట్ర అధ్యక్షులు డా॥ రాజ్కుమార్ జాదవ్, వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. భద్రాద్రి జోనల్ పరిధిలోని ఉన్న మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో అత్యధికంగా గిరిజనులు ఉండడం వలన గిరిజన లంబాడి బిడ్డలంతా ఐక్యమత్యంగా ఉండి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. లంబాడి బంజారా భాషను రాష్ట్ర భాషగా గుర్తించాలని, దేశంలోనే లంబాడి భాషకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని కోరారు. లంబాడీలు జుపుకునే గోర్ ధర్మ పండుగలకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సెలవు దినాలుగా ప్రకటించాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లైవ్ నివేదన పై భవిష్యత్‌లో చేయబోయే కార్యక్రమాలకు యువత అండగా ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో లంబాడి ఐక్యవేదిక ఆద్వర్యంలో చేయబోయే కార్యక్రమాలపై యువత విస్తృతంగా భాగస్వాములు అవ్వడంపై అవగాహన కలిగించి వారిని జాతి పునర్ నిర్మాణంలో భాగస్వాములను చేసే విధంగా జిల్లా నియోజకవర్గ మండల కో ఆర్వినేటర్లు, ఇన్‌చార్జీలు బాధ్యతలు చేపట్టాలని కోరారు. భద్రాద్రి జోనల్ లంబాడీల ఐక్యవేదిక ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన బాలు నాయక్కు జిల్లా నియోజకవర్గ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, లంబాడి బిడ్డలు, గ్రామస్తులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# మాన్యువల్ పహాణీ రైతులకు రుణమాఫీ చేయాలి..

## సొసైటీ పాలకవర్గ తీర్మానం

*కారేపలి, జూలై 23, ప్రభాతవార్త :*
పట్టా బుక్ సంబంధ లేకుండా మాన్యువల్ పహాణీ, ఈ సేవా పహాణీలపై గతంలో రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ 2024 పథకం వర్తింప చేయాలని కారేపల్లి సహకార సంఘం పాలకవర్గం తీర్మానం చేసింది. మంగళవారం సొసైటీ పాలకవర్గ సమావేశం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.... సంఘంలో రుణాలు పొందిన రైతులు 3790 మందికి రూ. 19కోట్ల 27లక్షలు రుణమాఫీ కోసం ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు. వీరిలో రూ. లక్ష లోపు రుణాలు ఉండి, భూమి పట్టా పాస్ బుక్ ఉన్న 668 మంది రైతు కుటుంబాలకు రూ. 2,06 కోట్లు మాఫీ జరిగిందని, వాటిని వారి రుణాల ఖాతాలలో జమ చేయటం జరిగిందన్నారు. భూమి పట్టా పాస్ లేకపోవటంతో కారేపల్లి సొసైటీలో రూ. లక్ష లోపు ఉన్న రైతులు 870 మందికి రూ. 1.90కోట్లు రుణమాఫీ ఆగిపోయింది దన్నారు. వీరికి రుణమాఫీ చేయాలని కోరుతూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ద్వారా ప్రభుత్వానికి నివేధించటం జరిగిందన్నారు. సింగరేణి మండలంలో గిరిజనేతర పేదలు తరతరాలుగా భూమి సాగు చేస్తూ నివసిస్తున్నార న్నారు. గిరిజనేతర, గిరిజన పేద రైతులకు సరైన చైతన్యం లేకపోవటం, దరణి సాంకేతిక సమస్యలతో 2018వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం చేపట్టిన భూముల ఆన్‌లైన్ నమోదు



ప్రక్రియలో వీరి సాగు భూములు ధరణిలో నమోదు కాలేదని తెలిపారు. అప్పటి ప్రభుత్వం స్వీకరించిన సాదా బైనామా ధరఖాస్తుల స్వీకరణలో సైతం పట్టాకాని రైతులు ధరఖాస్తులు చేసి ఉన్నారన్నారు. వీరికి రుణమాఫీలో న్యాయం జరగాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఉపాద్యక్షులు ధారావత్ మంగీలాల్, డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సరట్ల రోషయ్య, డేగల ఉపేందర్, కొత్తూరి రామారావు, మధ్యాహ్నపు శ్రీపివాస్, కార్యదర్శి బొల్లు హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### ఎట్టకేలకు రైల్వే గేటు వద్ద చేపట్టిన మరమ్మత్తు పనులు



*కారేపల్లి, జూలై 23,, ప్రభాతవార్త :*
ఇల్లందు ఖమ్మం ప్రదాన రహదారి మార్గంలో గల సింగరేణి మండలం గాంధీపురం రైల్వే గేటు సమీపంలో ఎట్టకేలకు రైల్వే శాఖ మరమ్మత్తు పనులు చేసిన క్రమంలో గేటుకు సమీపంలో బీటీ రహదారి కృంగటంతో పాటు లోతైన గుంటలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారు లకు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. తరచుగా వాహనాలు జారిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. రహదారి విషయమై గాందినగర్ రైల్వే గేట్ వద్ద భారీ గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని ఇటీవల స్ధానికులు రైల్వే అధికారులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన రైల్వే అధికారులు మంగళవారం రైల్వే గేటు వద్ద గుంతలమయంగా తయారైన రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టారు. సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టిన రైల్వే అధికారులకు స్ధానికులు కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రజాపాలనకు ప్రభావితమై కాంగ్రెస్‌లో చేరాం

*కారేపల్లి, జూలై 23, ప్రభాతవార్త :*



కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనకు ప్రభావితమై ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేది కాంగ్రెష్ ప్రభుత్వమే అని భావించి తాము కాంగ్రెస్ పార్టీలో చేరామని కారేపల్లి మండల ఎంపీపీ మాలోత్ శకుంతల, చీమలపాడు మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్ దంపతులు అన్నారు. కారేపల్లి మండలం చీమలపాడులోని స్వగృహంలో మంగళవారం వారు మాట్లాడుతూ..... ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తోందని, అది తమకు నచ్చి పార్టీలో చేరామన్నారు. అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమమే 2కళ్లుగా కాంగ్రెష్ పాలన కొనసాగుతోందన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాయాంలో నియోజకరవ్గం దినదినాభివృద్ధి చెందుతోందని కొనియాడారు.

### షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి

*కారేపల్లి, జూలై 23, ప్రభాతవార్త :*



కాంగ్రెస్ ఎన్నికల మ్యానిపెస్టోలో ప్రకటించినట్లు రైతులందరికి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతులు మంగళవారం బ్యాంకు అధికారులకు వినతిపత్రం అందజేవారు. పట్టాపాస్ బుక్ లేవని, పీఎం కిసాన్ డెటా ఆధారంగా అంటూ రుణమాఫీలో కోతలు పెట్టటాన్ని రైతులు నిరసించారు. రైతుల ఆవేదనను బ్యాంకు ఉన్నతాధికారులతో పాటు ప్రభుత్వం ఉన్నతాధికారులకు నివేదించాలని కోరారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పి షరతుల పేరుతో లబ్దిదారుల కోత విధించటం సరికాదన్నారు. మాన్యువల్ పహాణీలపై రుణాలు తీసుకొని వాటిని రెన్యూవలన చేసుకుంటూ వస్తున్నారని, వారికి అన్యాయం చేయటం మంచిదికాదన్నారు. కారేపల్లి సొసైటీలో 961 మంది రైతులు పట్టా పాస్ బుక్ లేకుండా ఉన్నారని, వారికి రూ. 3.18 లోలు రుణమాఫీ కావాల్సి ఉందన్నారు. 2011వ సంవత్సరం నుండి జూన్ 30/2024వరకు రైతు రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. భూమి పట్టాతో సంబంధం లేకుండా మాఫీ చేయాలని లేకుండా రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కే నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, ముండ్ల ఏకాంబరం, ముక్కా సీతారాములు, రేగళ్ళ మంగయ్య, కల్తీ భద్రయ్య, దాసరి మల్లయ్య, కరకపల్లి రాయమల్లు, మాలోత్ బాలు, బీ రాంబాబు, వాంకుడోత్ వీరన్న, సీతారామిరెడ్డి పాల్గొన్నారు.

# రూ.400 కోట్లతో నిర్మించిన కోల్ బంకర్స్ పగుళ్లు

**నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు**
**బాధ్యులపై చర్యలు తీసుకోండి**
**సింగరేణి కాలరీస్ వర్కర్స్‌యూనియన్ అధ్యక్షుడు సీతారామయ్య**



*సత్తుపల్లి, జూలై 23, ప్రభాతవార్త:*
సత్తుపల్లి మండలంలోని జేవీఆర్, కిష్టారం ఓపెన్ కాస్టు గనులలో ఉత్పత్తవుతున్న బొగ్గును రైల్వే మార్గం ద్వారా సప్లయ్ చేయాలని సింగరేణి సంస్థ గత రెండేళ్ల క్రితం రూ. 400 కోట్ల రూపాయలతో నిర్మించిన కోల్ స్టోరేజ్ రెండవ బంకర్ నాణ్యతా లోపంతో పగుళ్ల ఏర్పడిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సీతారామయ్య, రాజ్ కుమార్‌లు ఆరోపించారు. జేవీఆర్ సీహెచ్‌పి ప్లాంట్ ఇంచార్జి డివైజిఎం సోమశేఖర్‌తో జేవీఆర్ సీహెచ్‌పి ప్లాంట్‌ను మంగళవారం సందర్శించారు. పై ఓపెన్ కాస్టు గనుల్లో ఉత్పత్తి అవుతున్న బొగ్గును రైలు ద్వారా కొత్తగూడెం కేంద్రంలోని రుద్రంపూర్‌కు సరఫరా చేయడం కోసం దాదాపు రూ. 400 కోట్ల బడ్జెట్‌తో కోల్ ట్రాన్స్‌ఫర్టేషన్ నిర్మించిన మూడు కోల్ బంకర్స్‌లో రెండవ కోల్ స్టోరేజ్ బంకర్ నాణ్యతా లోపాల కారణంగా పగుళ్ల వచ్చిందని ఈ పగుళ్లకు కారణమైనటువంటి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని సీతారామయ్య, రాజ్ కుమార్‌లు డిమాండ్ చేస్తున్నారు. కోట్లాదిరూపాయల విలువైన పనులు చేపట్టిన గుత్తేదారుపై నిఘా లేక పోవడంవల్లే దీర్ఘకాలికంగా ఉండాల్సిన ఈ పనులు అణతికాలంలోనే బీటలువారాయని ఈ బంకర్ పగుళ్లను చూసిన ఏఐటియుసీ నాయకులు సైతం బిత్తర పోయారని వారు అన్నారు. కార్మికుల లక్ష్యమే ధ్యేయంగా చెప్తున్న యాజమాన్యం సత్తుపల్లిలో పని చేస్తున్న కార్మికులకు రక్షణ కరువైందని సీతారామయ్య, రాజ్ కుమార్‌లు అన్నారు. జేవీఆర్ ఓసీ, మరియు జేవీఆర్ సీహెచ్‌పిలో మంగళవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ముఖ్య అతిథులుగా సీతారామయ్య, రాజ్ కుమార్‌లు హాజరై సీహెచ్‌పిలో సమంతా కంపెనీ చేపట్టినటువంటి ఈ బంకర్ నిర్మాణాల్లో జరిగిన నాణ్యతా లోపాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీతారామయ్య, రాజ్ కుమార్‌లు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జేవీఆర్ సిహెచ్‌పి ఫిట్ కార్యదర్శి ప్రసాద్, జేవీఆర్ ఫిట్ కార్యదర్శి నర్సింహారావు, సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి ఘట్టయ్య, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సత్తుపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు ధార భీమయ్య, అ సిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సూర్యప్రకాష్, కిష్టారం ఫిట్ కార్యదర్శి కిషోర్ కుమార్, సుశీల్, సతీష్, జక్కం శ్రీనివాస్, పాకం అజయ్, మహేష్, బొగ్గ సుధాకర్, కోటేశ్వరరావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి తరలిరండి : శ్రీనివాస్

*సత్తుపల్లి, జూలై 23, ప్రభాతవార్త:*
పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టి చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని వచ్చే నెలలో తలపెట్టిన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గ సంఘ కార్యాలయంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బుస్సా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్య సభ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో వచ్చే నెల 5,6,7,



తేదీలలో ఢిల్లీ కేంద్రంగా పార్లమెంట్ ముట్టడించనున్నామని ఆయన తెలిపారు. అదే విధంగా మూడు రోజులపాటు ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమాలకు ఖమ్మం జిల్లా నుండి అన్ని నియోజక వర్గాల నుండి పెద్ద ఎత్తున ఢిల్లీకి తరలిరావాలని నారాయణవరపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జంతర్ మంతర్ వద్ద బీసీలలో నెలకొన్న అనేక సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు . అదే విధంగా ఢిల్లీలోని కేంద్ర మంత్రులను, ప్రతిపక్ష పార్టీ నేతలను, వివిధ పార్టీల ఎంపిలను ఎంపి ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో కలిసి పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలని విజ్ఞప్తి చేయనున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షులు మరీదు ప్రసాద్, సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పామర్తి నాగేశ్వరరావు, యువజ విభాగం అధ్యక్షులు హమీద్, రామారావు, సాయి, వివిధ మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# 15 బెటాలియన్‌ను సందర్శించిన అదనపు డీజీపీ

*సత్తుపల్లి, జూలై 23, ప్రభాతవార్త:*
సత్తుపల్లి మండల పరిధిలోని బి. గంగారం 15వ గిరిజన బెటాలియన్‌ను తెలంగాణ రాష్ట్ర బెటాలియన్ అధనపు డిజిపి సంజయ్‌కుమార్‌జైన్ (ఐపిఎస్) మంగళవారం సందర్శించారు. బెటాలియన్‌లోని బీటిసి, ట్రైనింగ్ సెంటర్, బెటాలియన్ మైన్ ఆఫీస్, బెటాలియన్ ఫైరింగ్ రేంజ్‌లను సంజయ్ కుమార్ జైన్ పరిశీలించారు. అనంతరం బెటాలియన్‌లోని దర్బార్ కార్యక్రమంలో పాల్గొని అ ధికారులు మరియు సిబ్బందితో కలిసి వారి



సమస్యలను అడిగి తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తానని సిబ్బందికి సంజయ్ కుమార్ జైన్ హామీ ఇచ్చారు. తొలుత అధనపు డిజిపి సంజయ్‌కుమార్ జైన్‌కు బెటాలియన్ కమాండెంట్ పి.జె.పి చటర్జి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. బెటాలియన్ ఆవరణలో అధనపు డిజిపి సంజయ్‌కుమార్‌జైన్ మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో అధనపు కమాండెంట్ పి. వెంకట రాములు,సహాయ కమాండెంట్‌లు ఎ. తిరుపతి, రంగారెడ్డి, సత్తుపల్లి టౌన్ సిఐ టి. కిరణ్, ఆ ర్ఐలు , ఆర్ఎస్ఐలు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి చేరనున్న పాలడుగు

*సత్తుపల్లి, జూలై 23, ప్రభాతవార్త:*
సత్తుపల్లి బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జిగా పనిచేసిన పాలడుగు శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్దమయ్యారు. సత్తుపల్లిలో బీఆర్ఎస్‌పార్టీలో దాదాపు ఆరేళ్లపాటు చురుకైన నాయకుడిగా పని చేసిన పాలడుగు శ్రీనివాసరావు మంగళవారం రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, కాంగ్రెస్ నాయకులు రావి నాగేశ్వరరావుతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిశారు. మంత్రి పొంగులేటి పాలడుగును పార్టీలో చేర్పించుకోవడానికి సుముఖత వ్యక్తం చేశారు. త్వరలో పాలడుగు తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ఆయన అనుచర వర్గాలు తెలిపాయి.

## సింగరేణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

*సత్తుపల్లి, జూలై 23, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్టు గనిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు సత్తుపల్లి సింగరేణి డిస్పెన్సరీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి కిష్టారం ఓసీ



మేనేజర్ బుడగం రామకృష్ణ ముఖ్య అతిధిగా హాజరవగా సింగరేణి వైద్యురాలు శిరీష వైద్య శిబిరానికి హాజరైన కాంట్రాక్టు ఉద్యోగులందరికీ బీపీ, షుగర్, ఈసీజిలతో పాటు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమకంలో రక్షణ అధికారి గోపి కిషోర్, సంక్షేమ అధికారి సందీప్, వైద్య బృంధం తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## దోమల నివారణకు పారిశుద్ధ్య కార్యక్రమాలు



*కల్లూరు, జులై 23, ప్రభాతవార్త*
సీజనల్ వ్యాధుల కారణంగా కల్లూరులో ఈగలు, దోమల నివారణకు తియోపాస్ ద్రావణాన్ని పిచికారి చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కిరణ్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పత్రాలు సిడిపిఓకు అందజేత



*కల్లూరు, జులై 23, ప్రభాతవార్త*
కల్లూరు ప్రాజెక్టు పరిధిలోని కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాలకు చెందిన ఐదుగురు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు 35 మంది తమ పదవీ విరమణ పత్రాలను మంగళవారం సిడిపిఓ మెహరున్నీసాబేగంకు అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా అంగన్‌వాడీలో సేవలందించి పదవీ విరమణ పొందటం పట్ల వారిని ఐసిడిఎస్ సిబ్బంది పర్యవేక్షకులు అభినందిస్తూ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు సుజాత, భవాని, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు ఉచిత బీమా



*కల్లూరు, జులై 23, ప్రభాతవార్త*
ప్రభుత్వం నూతనంగా స్వయం సహాయక సంఘాల వారికి ఉచిత భీమా సౌకర్యం కల్పించిందని ఎంపిడిఓ చంద్రశేఖర్, ఐకెపి ఏపిఎం వెంకటరామారావు తెలిపారు. మంగళవారం కల్లూరులో ఉషోదయ మండల సమైక్య కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ పొదుపు సంఘాల్లో ఉన్న సభ్యులకు ఋణం తీసుకున్న వారికి ఉచిత బీమాతో పాటు ప్రమాద బీమా రూ. 10 లక్షలు సౌకర్యం కల్పించడంతో పాటు చిరు వ్యాపారం పరిశ్రమల వ్యాపారంతో అభివృద్ధి పొందేందుకు ఆర్ధికంగా నిలదొక్కుకునేందుకు ఋణాలను అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఫ్రైడే డ్రై డే డెంగ్యూ నివారణ, విష జ్వరాల నివారణ, అమ్మ ఆదర్శ పాఠశాలలో అప్పగించిన బాధ్యతలు, జీవనోపాధుల కోసం అవగాహన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, మండల సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల వలన మానసిక ఉల్లాసం, శారీరక ధృడత్వం పెంపొందుతుంది

నేలకొండపల్లి, జూలై 23 (ప్రభాతవార్త): క్రీడా పోటీల వలన క్రీడాకారులలో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వంను పెంపొందిస్తుందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ కడవెండి శ్రీనివాస్, విశిష్ట అతిధి ఇంటర్నేషనల్ వైస్‌ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు వెల్లడించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గ్రీన్‌ట్రీ స్పోర్ట్స్ కన్వెన్షన్ హాలులో జిల్లా స్థాయిలో స్పోర్ట్స్ మీట్ సేవా కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా స్థాయి షటిల్, బ్యాడ్మింటెన్ మహిళా విభాగం 8జట్లు, పురుషుల విభాగం 16 జట్లు, చదరంగం జూనియర్స్ 14 మంది, సీనియర్స్ 18 మంది ఆటల పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలకు జిల్లాలో ఉన్న ఆర్యవైశ్యులు, వాసవియన్స్ దాదాపు 200 మంది పాల్గొన్నారు.

షటిల్ బ్యాడ్మింటెన్ మహిళా విభాగం



నుంచి విన్నర్స్ ప్రథమ స్థానంలో మధిర వాసవి క్లబ్‌కు చెందిన గుండా సింధూరి, తన్విత, ఖమ్మం రన్నర్స్‌గా ద్వితీయ స్థానంలో వనిత భక్తరామదాసు నేలకొండపల్లి క్లబ్‌కు చెందిన రేగూరి వాసవి, వల్లభ పరిమళ, షటిల్ బ్యాడ్మింటెన్ పురుషుల విభాగం నుంచి ప్రథమ స్థానంలో వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లికి చెందిన గెల్లా శ్రీధర్, గెల్లా భాను, రన్నర్స్‌గా ద్వితీయ స్థానంలో వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లికి చెందిన గెల్లా మహేష్, కొత్తా కిరణ్, చదరంగం పోటీలలో సీనియర్స్ ప్రథమ స్థానంలో వనిత వాసవి క్లబ్ ముదిగొండకు చెందిన కురివెళ్ళ స్వాతి, ద్వితీయ స్థానంలో వాసవి క్లబ్ సాయి గణేష్‌నగర్, ఖమ్మంకు చెందిన బొజ్జ వెంకటరామకృష్ణ, చదరంగం జూనియర్స్ పోటీలో వాసవి క్లబ్ పాల్వంచకు చెందిన సంక ఆరాధ్య, ద్వితీయ స్థానంలో కొత్తగూడెంకు చెందిన నిడమనూరు శశాంత్ గెలుపొందారు. విజేతలు అందరికి సర్టిఫికెట్స్, ప్రైజ్ మనీ, విన్నర్స్‌కు గోల్డ్ మెడల్, రన్నర్స్‌కు సిల్వర్ మెడల్స్ వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ అందచేసారు. ఈ పోటీలలో విజేతలైన వారిని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ తరుపున వచ్చే నెల ఆగస్టు 10,11వ తేదీలలో తమిళనాడు లోని తిరుచ్చిలో జరుగనున్న క్రీడా పోటీలలో పాల్గొననున్నారు. జిల్లా స్థాయిలో జరిగిన ఈ క్రీడా పోటీలకు అయిన ఖర్చు దాదాపు లక్ష రూపాయలు వ్యయంతో దాత ఆర్య మెడికల్ వారు జయప్రదంగా నిర్వహించారు.

# నేషనల్ హైవే రోడ్డుకు నేలకొండపల్లి వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ ఏర్పాటు చేయిస్తా

## -మంత్రి పొంగులేటి

నేలకొండపల్లి, జూలై 23 (ప్రభాతవార్త): కోదాడ టూ ఖమ్మం నేషనల్ హైవే రోడ్డు పైకి వాహనదారులు వెళ్ళి వచ్చేందుకు నేలకొండపల్లి గ్రామం వద్ద ఎంట్రీ, ఎగ్జిట్‌కు అనుసంధానంగా రోడ్డు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచారు. సోమవారం నేలకొండపల్లి పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుడు గుండా బ్రహ్మం కల్సి నేషనల్ హైవే రోడ్డుకు నేలకొండపల్లి వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ లేకపోవడం వలన ఈ ప్రాంత ప్రజలకు జరిగే ఇబ్బందులను గురించి చెప్పి వినతిపత్రం అందజేయగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై విధంగా హామీ ఇచ్చారు. కోదాడ టూ ఖమ్మం వరకు నిర్మాణం అవుతున్న నేషనల్ హైవే రోడ్డుకు చారిత్రకంగా, పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న మండల కేం ద్రమైన నేలకొండపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారి పైకి వెళ్ళి వచ్చే విధంగా



అనుసంధానంగా ఎంట్రీ, ఎగ్జిట్ రహదారి సౌకర్యం కల్పించాలని. దీని వలన నేలకొండపల్లి మండలం లోని ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ నాయకుడు గుండా బ్రహ్మం చెప్పారు. నేలకొండపల్లి గ్రామం నందు ఎన్నో ప్రాచీన దేవాలయాలు, దక్షిణ భారతదేశంలోనే అతి పెద్దదైన బౌద్ధస్థూపం, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాత, ప్రముఖ వాగ్గేయకారుడు, పరమ భక్తాగ్రేసరుడు అయిన భక్తరామదాసు జన్మస్థలం కావడంతో ఈ ప్రాంతం ఎంతగానో చారిత్రాత్మకంగా, పర్యాటకంగా ప్రాముఖ్యతను సంతరించుకుందని ఆయన చెప్పారు. జాతీయ రహదారి పైకి వెళ్ళి వచ్చేందుకు గ్రామంలో ఎక్కడ ఎగ్జిట్, ఎంట్రీ లేకపోవడం వలన ప్రజలకు, ఈ ప్రాంతకు వచ్చే పర్యాటకులకు ఎంతో ఇబ్బందికరంగా మారుతుందని ఆయన చెప్పారు. నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం వలన ఈ ప్రాంతం లోని అనేక మంది సన్న,చిన్నకారు రైతులు తమ భూములను కోల్పోవలసి వచ్చిందని, మిగిలిన కొద్దిపాటి భూమికైనా ఎక్కువ ధరకు అమ్ముకునే వీలు లేకుండా పోయిందని ఆయన అన్నారు. నేషనల్ హైవే రోడ్డు పైకి ఎక్కుటకు, దిగుటకు నేషనల్ హైవే అధికారులు గ్రామంలో నేషనల్ హైవే రోడ్డుకు అనుసంధానంగా రహదారి ఏర్పాటుకు ఎక్కడా మార్కింగ్ చేయలేదని ఆయన చెప్పారు. నేలకొండపల్లి గ్రామం నుంచి నేషనల్ హైవే పైకి వాహనదారులు వెళ్ళి, వచ్చేందుకు గాను గ్రామంలో ఎగ్జిట్, ఎంట్రీ అనుసంధానంగా రహదారి ఏర్పాటుకు మార్కింగ్ చేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా బానోతు బాలకృష్ణ నాయక్

కామేపల్లి, జూలై 23 (ప్రభాతవార్త):



కామేపల్లి మండలం రుక్కితండా గ్రామానికి చెందిన బానోతు బాలకృష్ణ సేవాలాల్ సేన జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా నియమితులయ్యారు. మంగళవారం నిర్వహించిన సేవాలాల్ సేన జిల్లా సదస్సులో రాష్ట్ర కన్వీనర్ శ్రీకాంత్ బాలకృష్ణను జిల్లా సేవాలాల్ సేనయువజన సంఘం అధ్యక్షులుగా నియమించారు. అవకాశం కల్పించిన సంజీవ్‌నాయక్ కు బాలకృష్ణ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

# లంబాడీల ఐక్యవేదిక నియోజకవర్గంలో కో ఆర్డినేటర్‌గా రవి

కామేపల్లి, జూలై 23 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం బండిపాడు గ్రామానికి చెందిన గుగులోతు



రవినాయక్‌ను లంబాడీల ఐక్యవేదిక (లైవ్) ఇల్లందు నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర చీఫ్ కో ఆర్డినేటర్ జాదవ్ రమేష్ నాయక్ నియామకపత్రాన్ని మంగళవారం అందజేశారు. గుగులోతు రవి మాట్లాడుతూ... లంబాడాల అభ్యున్నతికి కృషి చేస్తానని తనకు ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు చెల్లించాలి




కామేపల్లి, జూలై 23 (ప్రభాతవార్త): పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని సిఐటీయు నాయకురాలు జయమ్మ మంగళవారం డిమాండ్ చేశారు.సిఐటీయు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కామేపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ సిహెచ్ సుధాకర్‌కు వినతిపత్రం అందించారు.పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించి,కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.లేని ఎడల ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణ, బాదావత్ శ్రీను, జయమ్మ, సుగుణమ్మ, నాగలక్ష్మీ, గోవిందమ్మ, మేకల సుజాత, మంగతాయి, మంగమ్మ, డివైఎఫ్ఐ నాయకులు రాంబాబు, జ్యోతి, లక్ష్మీ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# ఎస్‌టివో కృష్ణారావు ఇల్లందుకు బదిలీ

నేలకొండపల్లి, జూలై 23 (ప్రభాతవార్త):



నేలకొండపల్లి ఎస్‌టివో ఎన్‌వి కృష్ణారావు ఇల్లందు సబ్‌ట్రెజరీ ఆఫీసుకు బదిలీ అయి వెళ్ళారు. మహబూబాబాద్ సబ్‌ట్రెజరీ అధికారిగా పని చేస్తున్న అఫీజ్ బదిలీ పై మంగళవారం ఇక్కడి సబ్‌ట్రెజరీ కార్యాలయం నందు ఎస్‌టివోగా బాధ్యతలు స్వీకరించారు. సంభందిత శాఖాపరమైన బదిలీల ప్రక్రియలో భాగంగా ఈ బదిలీలు జరిగాయి.

# రైతు బీమా కోసం రైతులు దరఖాస్తు చేసుకోండి

నేలకొండపల్లి, జూలై 23 (ప్రభాతవార్త):



2024-2025కు గాను 7వ ఆర్థిక సంవత్సరంకు కొత్త పట్టాదారు పాసుపుస్తకం 2023 జూన్ 28వ తేదీ వరకు వచ్చిన వారు, ఇంత వరకు కూడా రైతు బీమా చేసుకోకపోయిన రైతులు మాత్రమే రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లిలో విలేకరులతో మండల ఏవో అరుణకుమారి మాట్లాడుతూ కొత్తగా పాసుపుస్తకం వచ్చిన రైతులు రైతు బీమా కోసం ధరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. గతంలో ధరఖాస్తు చేసుకున్న రైతులు మరల ధరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఆమె అన్నారు. రైతు బీమా కోసం ధరఖాస్తు చేసుకోవాల్సిన రైతులు ధరఖాస్తు ఫారంతో పాటు రైతు పట్టాదారు పాసు పుస్తకం, లేదా ఎమ్మార్వో డిజిటల్ సంతకమైన డిఎస్ పేపర్, రైతు ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు, నామిని మైనర్ అయితే అపాయింటి మేజర్ అయి ఉండాలి. వీటిధరి ఆధార్‌కార్డుల జీరాక్స్ కాపీలు ఏఈవో సమక్షంలో ధరఖాస్తు మీద సంతకం చేసి ఇవ్వాలని ఆమె చెప్పారు. 1965 ఆగస్టు 14వ తేదీ నుంచి 2006ఆగస్టు 14వ తేదీ సంవత్సరం మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే రైతు బీమాకు అర్హులని, ఏగ్రామానికి చెందిన రైతులు ఆయా క్లస్టర్‌ల లోని రైతు వేదికలో ధరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

# కలుపు మందులు సకాలంలో వినియోగించండి

నేలకొండపల్లి, జూలై 23 (ప్రభాతవార్త):



కలుపు మందులు సకాలంలో రైతులు వినియోగించి అధిక పంట దిగుబడులను రైతులు సాధించాలని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి వెల్లడించారు. మంగళవారం మండ్రాజుపల్లి గ్రామం నందు రైతు పొలంలో వరి నేరుగా వెదజల్లే పద్ధతిలో ఆమె పాల్గొన్నారు. విత్తనం వెదజల్లే పద్ధతిని ఆమె చేసి చూపారు. ఈ సందర్భంగా ఏవో అరుణకుమారి మాట్లాడుతూ వరి నేరుగా విత్తు కోవడం వలన రైతులకు నాటుకూలీ ఖర్చు తగ్గించుకోవచ్చునని ఆమె చెప్పారు. ఎకరానికి 10 నుంచి 12 కిలోల విత్తనం సరిపోతుందన్నారు. పంట కూడా త్వరగా కోతకు వస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఇవో బి.అవినాష్, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలి

నేలకొండపల్లి, జూలై 23 (ప్రభాతవార్త): ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నేలకొండపల్లి మండల ఐద్వా కార్యదర్శి బెల్లం లక్ష్మీ డిమాండ్ చేసారు. మంగళవారం మండల ఐద్వా కమిటి ఆధ్వర్యంలో నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి రోగులను కల్సి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, ఆసుపత్రి సమస్యలను స్థానిక వైద్యాధికారి దృష్టికి తీసుకు వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల నాయకులు మున్నంగి లక్ష్మీ, సిరికొండ వెంకట్రావమ్మ, వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ వాటా లేకున్నా పెదవాగు పునరుద్ధరణ

**రిజర్వాయర్‌లో అప్రోచ్‌లు కొట్టి కథ నడుపుతాం**

**ఈసారి అలుగు డిజైన్ అనివార్యం**

**ఆంధ్రా ఆయకట్టు అంతా పోలవరంలో కలవలేదు**

**జిఆర్ఎంబి కీ దీనికీ ఎలాంటి సంబంధం లేదు**

**డ్యాం సేఫ్టీ నిపుణల సమక్షంలో ప్రభాతవార్తతో ఇంజనీర్ల బృందం**



అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తన 85శాతపు వాటా ధనాన్ని ఇవ్వకున్నా పెదవాగు ప్రాజెక్ట్ పునరుద్ధరణ అత్యవసరమని అత్యున్నత స్థాయి ఇరిగేషన్ ఇంజనీర్ల బృందం ప్రభాతవార్తకు ప్రత్యేకంగా వెల్లడించింది. నేషనల్ డ్యాం సేఫ్టీ స్టేట్‌లెవెల్ ఉన్నతాధికారి ప్రమీల నేతృత్వంలో మంగళవారం మందలపల్లి కార్యాలయంలో వీరంతా ముఖ్య సమావేశాన్ని నిర్వహించి, రిజర్వాయర్ విధ్వంసానంతర చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఛీఫ్ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్‌కుమార్‌లు.,జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ తరఫున వచ్చిన హైలెవెల్ డెలిగేట్ ప్రమీల సమక్షంలో అనేక వివరాలు వెల్లడించారు. వారంతా ఏం చెబుతున్నారంటే., నాశనమైన పెదవాగు ప్రాజెక్ట్ మరమ్మతుల విషయంలో తెలంగాణా సర్కార్ తొలి ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఖరీఫ్ సీజన్‌కి ఎలాగైనా సాగునీరందించడానికి ఆనకట్టకు పడ్డ గండిని పూడ్చకపోయినా దాన్ని అలానే ఉంచి, రిజర్వాయర్ మధ్యలో నిలబడే నీటిని తూములవైపుకి అప్రోచ్ చేసి, తాత్కాలికంగా ప్రస్తుత పంటకి ఊపిరులూదేందుకు యోచిస్తున్నామన్నారు. తర్వాతి దశలో పూర్తిస్థాయి మరమ్మతులకోసం ఉన్నతస్థాయి డిజైన్ చేయడం జరుగుతుందని, 80వేల క్యూసెక్కుల వరద తాకిడిని తట్టుకుని నిలబడే విధంగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎడాప్ట్ చేసుకుంటామన్నారు. ఇప్పుడున్న మూడు క్రస్ట్‌గేట్ల స్థానే అదనంగా మరిన్ని పెంచడమా లేక ఔట్‌ఫ్లో తేలిగ్గా బయటకు పోవడానికి "అలుగు" నిర్మాణాన్నే ప్రధానంగా తీసుకోవాలా అనేది త్వరలో బహిర్గతం చేస్తామని వారు వివరించారు. ఐతే దీనికి ఖర్చెంతవుతుందో అంచనాలు వస్తే తప్ప చెప్పలేమని, 85శాతం బడ్జెట్‌ని ఆంధ్రా సర్కార్ మ్యాచింగ్ గ్రాంటుగా ఇవ్వాలని, ముఖ్యమంత్రుల స్థాయిలో ఆ సంద్రింపులు జరుగుతాయన్నారు. ఇరురాష్ట్రాల ఇంజనీర్లా సంయుక్తంగా ఎస్టిమేట్లు తయారుచేయాలని, ఆ తరువాత మాత్రమే నిధుల మంజూరు ఖర్చులకు సంబంధించిన అంశాలు ముందుకొస్తామని వివరించారు. ఈ ప్రాజెక్ట్‌కింద ఆంధ్రాలో సాగవ్వాల్సిన 13వేల ఎకరాలకు గాను పోలవరం ముంపులో కలిసింది మహాఐతే 50శాతం ఉంటుందని, ఆరేడువేల ఎకరాలకు సాగునీరందాల్సి ఉన్నందున జిఆర్ఎంబి అగ్రిమెంట్ నిబంధనల ప్రకారం ఆరాష్ట్రం తన 85శాతం వ్యయభారాన్ని మోయాలని, ఒకవేళ ఏదేని పరిస్థితుల్లో అందుకు విఘ్నాలెదురైనా రిజర్వాయర్ మన భూభాగంలో ఉన్నందున మరమ్మతుల కార్యక్రమం మనకు తప్పదని సూచన ప్రాయంగా ఆ అత్యున్న ఇంజనీర్ల బృందం వెల్లడించింది. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ రంగంలోకి దిగిందని, వారి పర్యవేక్షణలో తాజా దుష్టాంతాన్ని మరింత లోతుగా అధ్యయనం చేసి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలు పంపుతామని స్పష్టం చేశారు.

**పెదవాగు జిఆర్ఎంబి ఇవ్వలేదు ?**

పెదవాగు ప్రాజెక్ట్‌ని గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్‌కి స్వాధీనపరచలేదని ఈ సమావేశంలో పాల్గొన్న ఈఈ సురేష్‌కుమార్ కొత్త విషయాన్ని చెప్పారు. గడచిన ఏడాది మధ్యలో గేట్ల రిపేర్లంటూ కోటిన్నర నిధులను ఖర్చుచేసినప్పుడు "జిఆర్ఎంబికి" ఎందుకు చెప్పలేదని, తదనుగుణంగా ఆంధ్రప్రదేశ్ వాటాని అడగకుండా మొత్తం తెలంగాణా ఖజానానుంచి ఎలా ఖర్చుచేశారని అడిగినప్పుడు ఆయన పై విధంగా స్పందించారు. అంటే ఈ విషయాన్ని ఎవరికీ తెలియజేయకుండానే తాము గ్రాంటు తెచ్చుకోవచ్చని ఆయన నేరుగానే వివరించారు. సరే..జిఆర్ఎంబికి డ్యాంని అప్పగించకున్నా, ఎపి వాటా 85శాతం తెచ్చుకోవాలి కదా అన్న ప్రశ్నకు ఇంజనీర్లందరూ స్పందించారు. "అత్యవసర పరిస్థితి కాబట్టి, గేట్ల భౌతిక స్థితి ప్రమాదకరంగా ఉంది కాబట్టి, ఆంధ్రాతో మంతనాలు పెట్టుకుంటూ కూర్చుంటే కుదరదు కాబట్టి తాము తెలంగాణా ఖజానా నుంచే ఖర్చు చేశాం" అంటూ సమాధానం ఇచ్చారు. ఇక్కడే కొన్ని ధర్మసందేహాలకు తావిస్తున్నారు. అదేమంటే..ఈ ప్రాజెక్ట్‌ని జిఆర్ఎంబికి స్వాధీనపరచనప్పుడు, ఇప్పుడు కూడా తాజా పునరుద్ధరణ అంశాన్ని తెలంగాణా ఇరిగేషన్ వారు ఈ రివర్‌బోర్డ్‌కి చెప్పక్కర్లేదు. అది లేనప్పుడు ఏ అధికారంతో వీళ్ళు ఆంధ్రాని వాళ్ళ వాటాధనం ఇమ్మని కోరతారు. అధికారికంగా ఈ హక్కు రాదుకదా. మరి ఒకటికి రెండు సార్లు జిఆర్ఎంబి తో సంప్రదించాలంటున్నారు. సాక్షాత్తూ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా మొన్నటి ఆయన సందర్శనలో ఈ విషయాన్ని పదేపదే ప్రస్తావించారు. ఈ ద్వంద్వ ప్రమాణాలపై ప్రబాతవార్త మరింత లోతైన అధ్యయనాన్ని అందించనున్నది. కోటిన్నర గేట్ల మరమ్మతుల గమ్మత్తు కూడా బయటపడుతుంది.



## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

ఖమ్మం రూరల్, జులై 23, ప్రభాతవార్త:

తిరుమలాయపాలెంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ, లోపల అదనపు కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందించారా వంటి వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందిస్తున్న బోజన, కాస్మోటిక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడిగుడ్లు, పండ్లు వంటి పౌష్టికా హారం అందిస్తున్నారా లేదా అని అదనపు కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యాలయంలోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంటచేసే ప్రాంతాలను పరిశీలించారు. తాజా సరుకులను అందిం చాలని, హాస్టల్ లోపల, బయట పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు.

## 24 గంటలు సేవలందించాలి

**-గోదావరి వరదల స్పెషల్ ఆఫీసర్ డా.అమర్‌సింగ్**

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం గోదావరి ముంపు పరివాహక ప్రాంతాలలో 10 ప్రాథమిక



ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యులు, స్థానికతను పాటించి అప్రమత్తంగా ఉండి 24 గంటలు ముంపునకు గురయ్యే ప్రజలకు సేవలు అందించాలని వైద్య ఆరోగ్య శాఖ అదనపు సంచాలకులు (మలేరియా, ఫైలేరియా) గోదావరి స్పెషల్ ఆఫీసర్ డా.అమర్‌సింగ్ వైద్యులకు సూచించారు. మంగళవారం ఐటిడిఏ కార్యాలయంలోని అదనపు వైద్య శాఖ అధికారిఛాంబర్ నుంచి జీమ్ మీటింగ్ ద్వారా ముంపు ప్రాంతాలలో పనిచేసే డాక్టర్‌లకు, వైద్య సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వరద తాకిడికి, ముంపుకు గురయ్యే గ్రామాల గిరిజన ప్రజలను ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ఇబ్బంది కలగకుండా వారిని ముందుగానే గుర్తించి, దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చేర్పించి డెలివరీ అయ్యే వరకు తగు జాగ్రత్తలు తీసుకుని వైద్యపరీక్షలు చేస్తూ ఉండాలని అన్నారు. అదేవిధంగా పలు సూచనలు చశ్రారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి డా.బాలాజీనాయక్, డా.చైతన్య, డా.స్పందన పాల్గొన్నారు.

# ఎటువంటి ఫిర్యాదులూ రాకుండా బదిలీల ప్రక్రియ చేపట్టాలి

**-టెలికాన్ఫరెన్స్‌లో గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరి శరత్**

భద్రాచలం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రం గిరిజన సంక్షేమ శాఖ ఆద్వర్యంలో పనిచేయుచున్న ప్రధానోపాధ్యాయులు, టీచర్ల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ స్థానికత, ఖాళీల పొజిషన్‌లో ప్రకారం ఆన్‌లైన్ ద్వారా చేపట్టాలని సంబందిత డీడీ ట్రైబల్ వెల్ఫేర్, డీటీడీవోలు పారదర్శకంగా చేపట్టి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా ప్రక్రియ పూర్తి చేయాలని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరి శరత్, సంబంధిత డీడీ ట్రైబల్, డీటీడీవోలకు ఆదేశించారు. మంగళవారం గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం హైద్రాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బదిలీల ప్రక్రియపై తీసుకోవాల్సిన కార్యాచరణపై ఆయన తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాలలో కానీ, ఆశ్రమ పాఠశాలలో పనిచేయుచున్న ప్రధానోపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్‌లు, ఉపాధ్యాయులు, ఒకే చోట పనిచేసిన వారికి తప్పనిసరిగా కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేయాలని, 70 శాతం మెడికల్ పరంగా ఇబ్బందుల్లో ఉన్నవారికి ప్రభుత్వం సూచించిన విధంగా వెసులుబాటు కల్పించి బదిలీ చేయాల్సి ఉంటుందని అన్నారు. బదిలీ



ప్రమోషన్ కోరు హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సిబ్బందిని ప్రభుత్వ జీవో 317 ప్రకారం ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. బదిలీలు సీనియార్టీ వైజ్‌గా చేయాలని, ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు తీసుకోగానే సీనియార్టీ లిస్టు కేటగిరి, క్యాడర్‌ల వారీగా అలాగే భార్య భర్తలకు సంబంధించిన జాబితా మల్టీ జోనల్ లెవెల్, ములుగు, భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం తప్పనిసరిగా డీడీ ట్రైబల్ వెల్ఫేర్, డీటీడీవో కార్యాలయంలో ప్రదర్శించారు. సంబంధించిన హెచ్ఎంలు, టీచర్లు



సీనియార్టీ లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వారం రోజుల్లో పై అధికారుల దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. సీనియార్టీ జాబితా తయారు చేసే విషయంలో ఏమైనా అవకతవకలు జరిగినట్లు, ఎవరైనా హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఫిర్యాదు చేస్తే సంబంధిత డీడీ ట్రైబల్ వెల్ఫేర్, డీటీడీవోలపై శాఖాపరమైన చర్యలతో పాటు సహకరించిన సిబ్బందిని సస్పెండ్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. బదిలీల ప్రక్రియ కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించాలని, ఐటిడిఏ పరిధిలో ప్రాజెక్టు అధికారి, కమిటీ సభ్యుల ద్వారా బదిలీలు చేపట్టాలని, ఐటిడిఏ లేని చోట జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కమిటీ ఆధ్వర్యంలో బదిలీలు చేపట్టాలని, అందుకు డీడీ ట్రైబల్ వెల్ఫేర్ డీటీడీవోలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బదిలీలు కోరే ఉపాధ్యాయులు, ప్రదానోపాధ్యాయులు వారు ఇచ్చిన ఆప్షన్‌ల ప్రకారం ఖాళీగా భర్తీ చేయాలని, ముందుగా ఖాళీలు ఉన్నచోట సీనియార్టీ ప్రకారం కౌన్సిలింగ్ ద్వారా ఆ పోస్టులను భర్తీ చేసిన తరువాత ఆప్షన్‌ల ప్రకారం మిగతా వాటిని భర్తీ చేయాలని అన్నారు. ప్రభుత్వం సూచించిన జీవో 317 ప్రకారం మల్టీ జనరల్ ప్రకారం భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, ములుగు జిల్లాలోని పనిచేయుచున్న గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానపోధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి ఎటువంటి పొరపాట్లు లేకుండా బదిలీల ప్రక్రియ పూర్తి చేస్తామని, కొత్తగా ప్రవేశపెట్టన యాప్ ద్వారా పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది డేటా ఎంట్రీ త్వరలో పూర్తి చేస్తామని సెక్రటరికి తెలిపారు.

ఈ కార్యక్రమంలో గిరి జన సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంచార్జ్, డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఆర్‌సీవో గురుకులం నాగార్జున, వివిధ జిల్లాల డిడి ట్రైబల్ వెల్ఫేర్‌లు, డీటీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు బాధిత గ్రామాలకు శాశ్వత పరిష్కారం చూపండి

**-అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

గోదావరి వరదల ముంపు బాధిత గ్రామాలకు శాశ్వత పరిష్కారం చూపాలని మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ముంపు గ్రామాలైన బూర్గంపహాడ్, నాగినేనిప్రోలు, గొమ్మూరు, సారపాక, మోతె, ఇరవెండి గ్రామాలకు శాశ్వత పరిష్కారం కోరుతూ రాజకీయ అఖిలపక్షం ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ నందు ముంపు ప్రాంతాలను కాపాడండి, శాశ్వత పరిష్కారం చూపండి అంటూ నినదిస్తూ ధర్నా నిర్వహించిన నిరసన తెలిపారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ముజాహిద్‌కు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన తహసిల్దార్ తమ న్యాయమైన డిమాండ్‌లను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్తానని, సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తానని అన్నారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ .. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ముంపు బాధితుల సమస్యలు



పరిష్కరించాలని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విన్నవించారు. ప్రభుత్వాలు మారిన ముంపు బాధితుల గోడు పట్టించుకునే నాథుడే కరువయ్యారని విచారం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించే వరకు ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. ముంపు బాధిత గ్రామాలకు 2013 భ సేకరణ చట్టం ప్రకారం శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు.

**-మంత్రి మాట నిలబెట్టుకోవాలి**

ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వరద ముంపు గ్రామాల పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టగా, దీక్ష శిభిరాన్ని సందర్శించి ముంపు ప్రాంత గ్రామాలకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని, ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడి సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తానని మాట ఇచ్చారని, ఇచ్చిన నిలబెట్టుకోవాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి పరిరక్షణ సమితి అధ్యక్షుడు బూసిరెడ్డి శంకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, బిక్కసాని శ్రీను, జలగం జగదీష్, కొనకంచి శ్రీనివాసరావు, చుక్కపల్లి బాలాజీ, భూపల్లి నరసింహారావు, వలదాసు సాలయ్య, ఈవీఆర్, టీడీపీ నాయకులు తాళ్ళూరి జగదీష్, బీజేపీ నాయకులు బిజ్జం శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, దామర శ్రీను, సీపీయం నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, భయ్యా రాము, రాయల వెంకటేశ్వర్లు, వర్తక సంఘం నాయకులు లక్కోజు విష్ణు, గూడూరు వెంకన్న, స్థానికులు, ఉపాధ్యాయులు, లైక్ పాషా, సోహెల్‌పాషా, మాడిశెట్టి లక్ష్మణ్, దస్తగిరి, మున్నా, సరఫరాజ్ అలీబాబా, కేసుపాక భిక్షలరావు, ప్రభాకర్, ఆటో యూనియన్ నాయకులు, రైతులు సంఖ్యలో పాల్గొన్నారు.



# తగ్గుముఖం పట్టిన గోదావరి

**-తూరుబాక, పర్ణశాల రహదారులను వీడిన వరద**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

గత కొన్ని రోజులుగా ఉగ్రరూపం దాల్చిన గోదావరి నది మంగళవారం సాయంత్రం క్రమేపీ తగ్గుముఖం పట్టింది. దీంతో గోదావరి పరివాహక గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. సోమవారం గోదావరి నీటిమట్టం భారీగా పెరగడంతో దుమ్ముగూడెం మండలంలోని భద్రాచలం, చర్ల ప్రధాన రహదారి తూరుబాక గ్రామం వద్ద నీటమునిగింది. అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోకి వెళ్ళే ప్రదాన రహదారిపైకి కూడా గోదావరి వరద చేరడంతో ప్రధాన రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు, ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇదిలా ఉండగా మంగళవారం సాయంత్రానికి దుమ్ముగూడెం హెడ్‌లాక్స్ వద్ద అడుగున్నర నీటిమట్టం తగ్గి 24 అడుగులకు చేరింది. గోదావరి తగ్గుముఖం పట్టడంతో మండల అధికారులతో పాటు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. గోదావరి వరదలను



ఎదుర్కొనేందుకు అధికారులు అన్ని విధాల సంసిద్ధమై నది పరివాహక గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సంసిద్ధం అయ్యారు. మండల పరిధిలోని మంగువాయిబాడువా, కే.రేగుబల్లి 01, సీతానగరం గ్రామాలలో పునరావాస కేంద్రాలను కూడా సిద్ధం చేశారు. భద్రాచలంలోని మూడువ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన వెంటనే గోదావరి ముంపు గ్రామాల



ప్రజలను తరలించేందుకు అదికారులు సంసిద్ధమైన తరుణంలో గోదావరి శాంతించి తగ్గుముఖం పట్టడంతో ఊపిరి పీల్చుకున్నారు. దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం, పర్ణశాల, నర్సాపురం పీహెచ్‌సీల వైద్యసిబ్బంది నది పరివాహక గ్రామాల్లో హెల్త్‌క్యాంపులు నిర్వహించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడేందుకు చర్యలు చేపట్టారు.



## సున్నంబట్టి గ్రామాన్ని సందర్శించిన భద్రాచలం ఏఎస్పీ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతం అయిన సున్నంబట్టి గ్రామాన్ని భద్రాచలం ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో చుట్టూ వరద పరిస్థితిని పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. వర్షాలు, వరదలు పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించిన విధంగా తగు జాగ్రత్తలు పాటించాలని, వరదలు ఎక్కువైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలి వెళ్ళేలా సిద్ధంగా ఉండాలని ఆయన గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం గోదావరి పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు. అలాగే పర్ణశాలలోని సీతవాగు ప్రాంతాన్ని, తూరుబాక వాగు వంతెన వరద ఉధృతిని పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడడమే పోలీసుల లక్ష్యంగా విధులను నిర్వర్తించాలని, మీ ప్రాణాలను కాపాడుకుంటూ ప్రజల ప్రాణాలను కాపాడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ అశోక్‌బాబు, పలువురు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయల చంద్రశేఖర్ ఆశయ సాధనకు పోరాడుదాం

**-సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ ప్రజాపంద జిల్లా నాయకురాలు కెచ్చెల కల్పన**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం గుడి, బడి, గుడిసెల కోసం, భూమి, భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం, ప్రజల అవసరాల కోసం పనిచేసిన రాయల చంద్రశేఖర్ ఆశయ సాధన కోసం పోరాడదామని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ ప్రజాపంద జిల్లానాయకురాలు కెచ్చెల కల్పన పిలుపునిచ్చారు. మండల పరిధిలోని రామచంద్రునిపేట గ్రామంలో రాయల చంద్రశేఖర్ సంతాప సభ ఆ పార్టీ మండల కార్యదర్శి సాయన్న అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కెచ్చెల కల్పన పాల్గొని మాట్లాడుతూ .. రాయల చంద్రశేఖర్ విద్యార్థి దశ నుంచి ప్రజల సమస్యలపై పోరాడారని, భారత విప్లవ ఉద్యమం కోసం కుటుంబం అంతా విప్లవం వైపు నడిచిందని, ఆయన మరణ వార్త విప్లవానికి తీరని లోటని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరి వెంకటేశ్వర్లు, వెంకటనర్సమ్మ, కుమారి, వీరభద్రం, రాజు, లక్ష్మిదేవి, ముత్యాలక్క, గంగరాజు, నాగరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-ముంపు ప్రాంత ప్రజలు సైతం అధికారులకు సహకరించాలి**

**-భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**



ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 51.6 అడుగులకు మంగళవారం చేరుకుంది. దీంతో బూర్గంపహాడ్ మండలంలోని లోతట్టు ప్రాంతాలకు వరద నీరు చేయడంతో వరద ప్రాంతాలను భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు పర్యటించారు. మండల కేంద్రంలో పలు ఇండ్లలోకి వరద నీరు చేరడంతో అధికారులు అప్రమత్తం అయ్యి ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు చర్యలు వేగవంతం చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిభా పాఠశాలలు ఏర్పాటు చేసి పునరావాస కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. వసతులు గురించి వరద బాధితులను అడిగి తెలుకున్నారు. అదేవిధంగా సారపాక, నాగినేనిప్రోలు, మోతె, ఇరవెండి, గ్రామాల్లో పర్యటించి అక్కడున్న పరిస్థితులను గ్రామస్తులను, తహసిల్దార్ ముజాహిద్‌ను అడిగి తెలుసుకున్నారు. వరద పెరుగులపై అదికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ముంపు ప్రాంత ప్రజలకు అండగా నిలబడాలని సూచించారు. ముంపు ప్రాంత ప్రజలు సైతం అధికారులకు సహకరించాలని కోరారు. ఆయన వెంట తహసిల్దార్ ముజాహిద్, మండల అభివృద్ధి అధికారి జములారెడ్డి, ఆర్ఐ నర్సింహారావు, ముత్తయ్య, సారపాక పంచాయతీ కార్యదర్శి మహేష్, రెవెన్యూ శాఖ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.